జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 212 విశాఖపట్నం | సోమవారం 18 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00

# అమ్మ ఒడి - ఆంక్షల ఒడి..

## షరతులు పూర్తి చేసిన వారికే పథకం..




కర్నూలు, : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికగా భావించే పథకాల్లో అమ్మఒడి ఒకటి. నవరత్నాల ప్రతిష్టాత్మకమైన పథకంగా జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. అయితే ఇప్పుడు ఈ పథకం నిర్వహణలో కొత్తగా కొన్ని ఆంక్షలు అమల్లోకి తీసుకురావాలని అధికారులు నిర్ణయించారు. ఈ పథకం ద్వారా పాఠశాలకు వెళ్లే విద్యార్థి తల్లి ఖాతాలో ప్రోత్సాహకం కింద ఏడాదికి రూ.15 వేలు అందిస్తున్నారు. ఇందులో రూ.వెయ్యి పాఠశాలల ఆయా జీతాల కోసం మినహాయించి మిగతా రూ.14వేలు ఇస్తున్నారు. ఈ పథకాన్ని ఐదేళ్లపాటు అందిస్తానని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. తొలుత జనవరిలోనే దీని అమలుకు నిర్ణయించారు. 75 శాతం హాజరు ఉంటేనే ఇస్తామని ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరంలోనే 75 శాతం హాజరు ఉన్నవారికే వచ్చే విద్యా సంవత్సరంలో అమ్మఒడి అందిస్తారు. ప్రస్తుతం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం అమ్మ ఒడికు సంబంధించిన అర్హతలను పేర్కొన్న విద్యాశాఖ నవంబర్ 8 నుంచి ఏప్రిల్ 30 వరకు విద్యార్థి హాజరు 75 శాతం లేకపోయినా ప్రయోజనం పొందలేరని స్పష్టం చేసింది. వాస్తవంగా జనవరిలో ఇవ్వాల్సిన అమ్మఒడి పథకాన్ని జూన్‌కువాయిదా వేసిన ప్రభుత్వం ఇప్పుడు సమయం దగ్గర పడుతుండటంతో ఆంక్షల పేరుతో హడావుడి ప్రారంభించింది. ఈ క్రమంలో పన్నెండు రకాల షరతులు పూర్తి చేసిన వారికే పథకం వర్తిస్తుందని ప్రకటించింది. దీంతో లబ్దిదారుల్లో హైరానా నెలకొంది. 75 శాతం హాజరు, కొత్త బియ్యం కార్డు, కొత్త జిల్లాల నేపథ్యంలో ఆధార్ కార్డులో జిల్లాల పేరు మార్చుకోవాలని సూచించింది. కరెంట్ బిల్లు 300 యూనిట్లు కన్నా తక్కువ వాడి ఉండాలి, తల్లి, విద్యార్థి ఒకే ఇంట్లో ఉండాలి, విద్యార్థి ఈకేవైసీ, వాలంటీర్ దగ్గర వివరాలు చెకింగ్, **(మిగతా 2లో..)**

## నెల్లూరులో రాజకీయ వర్గాలు లేవు.. అంతా జగన్ వర్గమే: అనిల్



నెల్లూరు: రెండు రోజుల్లో రాజన్న గుండె భరోసా కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆయన ఆదివారం గాంధీ బొమ్మ సెంటర్‌లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. తన జీవితాంతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు. తన సభ ఎవరికీ పోటీ కాదని పేర్కొన్నారు. తాను ఎవరికీ పోటీకాదని, అదే విధంగా తనకు ఏవరూ పోటీకాదని స్పష్టం చేశారు. ఏదో జరిగిపోతున్నట్టు ప్రచారం చేయటం భావ్యం కాదని అన్నారు.తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా ఉన్నానని, అంటే అది తమ నాయకుడు సీఎం జగన్ చలవే అని గుర్తుచేశారు. తాను ఇప్పటి వరకు పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు 70 శాతం మేర మాత్రమే న్యాయం చేశానని తెలిపారు. తనకు పదవులు మీద వ్యామోహం లేదని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో రాజకీయ వర్గాలు లేవని.. అంతా సీఎం జగన్ వర్గమేనని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్‌కు స్పష్టత లేదని, అతను భీమ్లా నాయక్ కాదని.. బిచ్చం నాయక్ అని ఎద్దేవా చేశారు. 175 సీట్లలో జనసేన పార్టీ పోటీ చేస్తే పవన్ కళ్యాణ్‌ను భీమ్లా నాయక్‌గా పిలుస్తానన్నారు. నెల్లూరు నగర ప్రజల ఆశీస్సులతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లో మీడియా ఎన్ని ప్రచారాలు చేసినా జగనన్న సైనికుడిగానే కొనసాగుతానని తెలిపారు. మూడేళ్ల పాటు మంత్రిగా తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. 2024 ఎన్నికలలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి సీఎంగా చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బాబాయ్ చేతిలోకి విశాఖ ?



విశాఖ: విశాఖ స్మార్ట్ సిటీ. అంతేనా అందరినీ ఆకట్టుకునే సిటీ. అన్నింటికీ మించి జగన్ కి విశాఖ అంటే మోజు ఎక్కువ అని చెబుతారు. ఎక్కడ పార్టీ వ్యవహారాలు ఎలా ఉన్నా విశాఖ విషయం వచ్చేసరికి ఆయన ప్రత్యేక దృష్టి పెడతారు. అలాంటి విశాఖను గత ఆరేళ్ళుగా విజయసాయిరెడ్డి చూశారు. ఆయన రాజ్యసభ మెంబర్ గా 2016లో నియమితులైన వెంటనే విశాఖకు వచ్చేశారు. రాజ్యసభ సభ్యునిగా నోడల్ జిల్లాగా విశాఖను చేసుకుని ఆయన పనిచేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడానికి ఉత్తరాంధ్రాలో ఫ్యాన్ గాలి వెల్లువలా వీచడానికి విజయసాయిరెడ్డి కృషి కూడా ఉందని చెప్పాలి. అయితే పార్టీ సంస్థాగతంగా చేసే అనేక మార్పులలో భాగంగా ఉమ్మడి విశాఖ వైసీపీ బాధ్యతలు టీటీడీ చైర్మన్ జగన్ సొంత బాబాయ్ అయిన వైవీ సుబ్బారెడ్డికి అప్పగిస్తున్నట్లుగా తెలుస్తోంది. దీనికి సంబంధించి ఈపాటికే మౌఖిక ఆదేశాలు జారీ చేశారని తెలుస్తోంది. ఇక విజయసాయిరెడ్డికి ఈ మధ్యనే పార్టీ అనుబంధ విభాగాలకు ఇంచార్జిని చేశారు. ఆయన వాటిని యాక్టివ్ చేయాలి. అలా దాంతో పాటు ఢిల్లీలో బాధ్యతలు చూసుకోవాలి. ఇలా ఇతర బాధ్యతలు విజయసాయిరెడ్డికి చాలా ఉన్నాయి. దాంతో విశాఖ ఉమ్మడి జిల్లా వైసీపీ బాధ్యతలను ఇక మీదట వైవీ సుబ్బారెడ్డి చూస్తారు అని తెలుస్తోంది. ఇక ఉత్తరాంధ్రాలో ఉమ్మడి శ్రీకాకుళం విజయనగరం జిల్లాల బాధ్యతలను సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ చూసుకుంటారు అని కూడా అధినాయకత్వం డిసైడ్ చేసినట్లుగా తెలుస్తోంది. మొత్తానికి ఉత్తరాంధ్రాలో ఈసారి కూడా గత మ్యాజిక్ రిపీట్ చేయడానికి జగన్ రెడీ అవుతున్నారు. ఇక విశాఖ జిల్లా ఎటూ తన ఫేవరేట్ కాబట్టి బాబాయ్ చేతిలో పెట్టారని అంటున్నారు.

## ఈస్టర్ సందర్భంగా జగన్ శుభాకాంక్షలు



అమరావతి: సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఈ పండుగ రోజు దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## యానాం బాలయోగి బ్రిడ్జ్‌పై రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి




కోనసీమ: కోనసీమ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని ఐ.పోలవరం మండలంలో యానం బాలయోగి బ్రిడ్జ్‌పై ఓ బైక్‌ను ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన మరో చిన్నారి కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలిచారు.

## పవర్ హాలిడే అమలు.. రోజంతా పనిచేసే పరిశ్రమలకు రిలీఫ్



అమరావతి, : రాష్ట్రంలో విధించిన విద్యుత్ ఆంక్షల్లో కొన్నింటిని మినహాయిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. ఈమేరకు డిస్కంలకు కొన్ని సూచనలు చేసింది. గృహ, వ్యవసాయ వినియోగదారులను దృష్టిలో ఉంచుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. వాస్తవంగా ఈనెల 8వ తేదీ నుండి పరిశ్రమలకు కొన్ని ఆంక్షలు విధిస్తూ ఇంధన శాఖ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ ఆంక్షలపై విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూనే పలు పరిశ్రమలు, హెచ్‌టీ- వినియోగదారులకు వాటి నుంచి మినహాయింపునిచ్చింది. అలాగే, నిబంధనలు అతిక్ర మించిన పరిశ్రమలపై అదనపు చార్జీలు విధించడానికి అనుమతిస్తూ, తద్వారా విద్యుత్ డిమాండ్‌ను సమతుల్యం చేసి, కోతలు పెరగకుండా చర్యలు చేపట్టింది. డిస్కంలు తాము తీసుకున్న నిర్ణయాన్ని, అందుకు దారితీసిన పరిస్థితులను ఏపీఈఆర్‌సీ దృష్టికి తీసుకువెళ్లాయి. వాటిని పరిశీలించిన మండలి.. పవర్ హాలిడే, ఇతర నిబంధలను సమర్థిస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 22 విభాగాలకు మాత్రం వీటి నుంచి మినహాయించాలని సూచించింది. అదే విధంగా.. **(మిగతా 2లో..)**

## ఆర్థిక వృద్ధిపై డిస్కస్ చేద్దాం

### యూకే పీఎం బోరిస్ ట్వీట్



యుకె: యుకె ప్రధాని బోరిస్ జాన్సన్ ఏప్రిల్ 21, 22 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు ఈ వారం నేను భారత్‌లో పర్యటించబోతున్నాను" అని ఆయన ఒక ట్వీట్‌లో తెలిపారు. నిరంకుశ రాజ్యాల నుండి మన శాంతి, శ్రేయస్సుకు మేము బెదిరింపులను ఎదుర్కొంటున్నందున, ప్రజాస్వామ్యయుతంగా.. స్నేహితులు కలిసి ఉండటం చాలా అవసరం" అని బోరిస్ జాన్సన్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. యూకే పిఎం భారతదేశాన్ని ఒక ప్రధాన ఆర్థిక శక్తిగా, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అభివర్ణించారు. బ్రిటన్‌కు భారత్ అత్యంత విలువైన వ్యూహాత్మక భాగస్వామి ఇండియానే అని ఆయన అన్నారు. బోరిస్ జాన్సన్ భారత పర్యటనలో ప్రధాన దృష్టి ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధిపైనే ఉంటుంది. "నా భారత పర్యటన మన రెండు దేశాల ప్రజలకు ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధి నుండి ఇంధన భద్రత.. రక్షణ వరకు నిజంగా ముఖ్యమైన విషయాలను అందిస్తుంది" అని తన ట్వీట్?లో తెలిపారు. బ్రెగ్జిట్ అనంతర వ్యూహంలో భాగంగా బ్రిటన్ నమ్మె చేయాలని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చల పురోగతికి కూడా ముందుకు రానున్నట్టు చెప్పుకొచ్చాడు. **(మిగతా 2లో..)**

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# ఎస్పీ బాపట్ల జిల్లా, హెల్ప్ లైన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ



చీరాల, ఏప్రియల్ 17, ప్రజాపాలన : అత్యవసర సమయాలలో ప్రజలు, ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228కు, కాల్ లేదా వాట్సాప్ ద్వారా, సందేశం పంపి, పోలీసు సేవలు పొందవచ్చని,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ఎస్పీబాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228ను కంట్రోల్ రూమ్ లో, జిల్లా ఎస్పీవకుల్ జిందాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ,ప్రజలు వారి సమస్యలపై స్వేచ్ఛగా, పోలీస్ కంట్రోల్ రూమ్ కు, 24/7 ఫోన్ ద్వారా తెలియపరచవచ్చని, శాంతిభద్రతలకు, ఏదేని అత్యవసర సమయాల్లో,ప్రజలకు సహాయం అందించేందుకు ఉపయోగకరమని ఎస్పీ అన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం అందించి, సహకారం అందించాలని,ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.మహిళలు, చిన్న పిల్లల సమస్యల పై మరియు ఇతర నేరాల సంబంధిత సమస్యలపై, పోలీసులకు ఫిర్యాదుచేయడానికి, క్రొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8333813228 ను, ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెంబర్ కి వచ్చిన ఫిర్యాదులను, కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది, ఆయా సంబంధిత అధికారులకు సత్వరమే చేరవేయు ట ద్వారా, తక్షణమే తగినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాక ఆయాఫిర్యాదులను, ప్రత్యేకంగా స్వయంగా పర్యవేక్షిస్తా నన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు తదితర విషయాలపై, పోలీసుస్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయలేని సంధర్భంలో, ఈ నెంబర్‌ను వినియోగించవచ్చ న్నారు. పార్కులు, ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాల, కళాశాల ఆవర ణల్లో, బహిరంగ ప్రదేశాల్లో, రాత్రి వేళ ల్లో మద్యం సేవించడం, మరియు మహిళలపై ఆకతాయిల అల్లర్ల వంటి సమాచారాన్ని లేదా దృశ్యాలను,ఈ నెంబర్ ద్వారా, నిర్భయంగా తెలియపరచ వచ్చన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారి, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారి, సమాచారం అందుకున్న వెంటనే, పోలీసువారు చర్యలు తీసుకుంటారని, సమాచారం అందించిన వారి వివరాలను, గోప్యంగా ఉంచుతామన్నారు.

# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి...



రాజానగరం: ప్రజాపాలన ప్రతినిధి: గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు గ్రామ సమీపంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె మాధవి లతను కోరారు.రాజమహేంద్రవరం కలెక్టర్ అతిథి గృహంలో రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా జిల్లా కలెక్టర్ కె మాధవీలతను నియోజకవర్గం లోని పలు సమస్యలపై సమావేశ మయ్యారు.. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గ్రామాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పన గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగిందన్నారు.వేసవి దృష్ట్యా గ్రామంలో నివసించే ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కాలం చెల్లిన పైపు లైన్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుచేయాలని, అవసరమైన చోట ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళ పథకంలో భాగంగా పెండింగ్లో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో భూసేకరణ నిమిత్తం భూమి ఇచ్చిన వారికి సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.హౌసింగ్ లబ్ధిదారులకు జాప్యం లేకుండా బిల్లులు చెల్లించాలని,గృహ నిర్మాణం కోసం సేకరించిన స్థలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నామని అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించే సమయంలో వారు నివసిస్తున్న గ్రామ సమీపంలోనే కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.రైతులకు ఖరీఫ్ పంటకు సంబంధించి పుష్కలంగా నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో అవసరం ఉన్న ప్రతి గ్రామంలో బరియల్ గ్రౌండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని నిధుల విషయం గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగిందన్నారు.పై విషయాల గురించి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డాక్టర్ కె.మాధవిలత రాజానగరం నియోజక వర్గం అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి నియోజక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

# అమ్మ ఒడి - ఆంక్షల ఒడి..

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులుంచుకోవడం , బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింకు చేసుకోవడం.. ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్‌తో లింక్ చేసుకోవడం వంటివన్నీ చేయాలి. బ్యాంక్ అకౌంట్ రన్నింగ్‌లో ఉండాలని.. ఒక వ్యక్తికి రెండు కన్నా ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉన్నట్లయితే ఎన్‌పీసీఐ చేయించుకోవాలని సూచించడం జరిగింది. గవర్నమెంట్ ఉద్యోగి, ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి జగనన్న అమ్మ ఒడి వర్తించదనీ స్పష్టం చేశారు. ఒకవేళ తీసుకొని వుంటే వారిపై క్రిమినల్ కేసులు పెడతారు. చివరికి కొత్త జిల్లాల వారీగా ఆధార్ కార్డు మార్చుకోవాల్సి ఉంది. ఇన్ని షరతులు పూర్తి చేసిన వారికే అమ్మఒడి వస్తుంది. ఏ ఒక్కటి పెండింగ్‌లో ఉన్నా ఆశలు వదులుకోవాల్సిందే.

**300 యూనిట్లు వాడితే అమ్మఒడికి ఎసరే..**

ఇంట్లో విద్యుత్ వాడకం 300 యూనిట్లు దాటితే అమ్మ ఒడి పథకం వారికి వర్తించదు. ఈ విషయంలో పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లించే వాళ్లకు అమ్మ ఒడి వర్తించదు. వాస్తవంగా కర్నూలు, నంద్యాల జిల్లాలో అమ్మ ఒడి కింద దాదాపు 5.40 లక్షల మంది విద్యార్థులు ఉంటే, గత ఏడాది లక్షన్నర మందికి కోత విధించారు. 3.60 లక్షల మందికి విద్యార్థులకు మాత్రమే అమ్మఒడికి అర్హులుగా గుర్తించారు. అయితే అనర్హులుగా గుర్తించిన ఒకటిన్నర లక్ష తల్లుల్లో.. చాలా వరకు బ్యాంకు ఖాతాలు సరిగా లేకపోవడం, ఒకవేళ ఉన్నా ఆధార్ లింకు లేకపోవడం, విద్యార్థుల అటెండెన్స్ తక్కువగా ఉండడం, ఇలా ఎన్నో కారణాలు చూపి తొలగించడం జరిగింది. ఈ క్రమంలో వీటిని పునరుద్ధరించాలని. తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడంతో.. తిరిగి వాటిని సరిచేసుకోవాలని సూచించారు జరిగింది. అన్ని సరి ఉన్నాయి.. ఇక అమ్మఒడి రావడమే ఆలస్యం అంటూ ఎదురు చూస్తున్నా%ె౨% అమ్మలకు.. తిరిగి ప్రభుత్వం.. 12 ఆంక్షలతో కూడిన జాబితాను విడుదల చేయడం ప్రస్తుతం మింగుడుపడటంలేదు. ప్రభుత్వ తాజా నిబంధనలతో ఈ మారు సంఖ్య తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# జగన్ బాదుడుపై కాలవ శ్రీనివాసులు సైకిల్ యాత్ర



అనంతపురం: జనంపై సీఎం జగన్ బాదుడుకు వ్యతిరేకంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదివారం అనంతపురం జిల్లా రాయదుర్గంలో సైకిల్ యాత్ర చేపట్టారు. ఐదు కిలో మీటర్ల మేర సైకిల్ యాత్ర కొనసాగింది. సైకిల్ యాత్రలో 'దొంగల రాజ్యం.. దోపిడీ రాజ్యం.. వద్దు రా నాయన' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచడంతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పెంచిన చార్జీలను తగ్గించాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంటుగా రత్నశ్రీ



గుంటూరు : ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితిలో సామాజిక స్వచ్ఛంద సంస్థలోని ఆశయాలైన బిసి సీఎం కావాలని, మహిళలకు అన్నింటిలో 50% వాటా ఉండాలని, రిజర్వేషన్ స్థానంలో జనాభా ప్రాతిపదికన రిప్రజంటేషన్ కావాలని, 5 లక్షల జనాభా ఉన్న ప్రతికులం నుండి అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని, SC,ST,Muslim, క్రిష్టియన్, బుద్దిస్టలకు ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాలు రావాలి కుల రహిత సమాజాన్ని సమర్థిస్తూ సమతాకులం ప్రతిపాదనల పట్ల ఆకర్షితులైన...చెల్లి రత్నశ్రీ ని ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివభాగ్యారావు నియమించారు.రత్నశ్రీ గుంటూరు,నర్సరావుపేట పార్లమెంట్స్ పరధిలో 7 కులాలతో గానీ అంతకుమించిన కులాలతో పార్లమెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తానని..తర్వాత 7 కులాలతో గానీ అంతకుమించిన కులాలతో అసెంబ్లీ కమిటీలు ఏర్పాటు చేస్తానని... 7 కులాలతో మండల కమిటీలను ఏర్పాటు చేస్తానని.... మండల కమిటీ వారి చేత ఎంపీపీ, జెడ్పీటీసీ,ఎంపీటీసీలను నామినేట్ చేయిస్తానని... 38 అనుబంధ విభాగాలను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా పార్స్ ఏపీ స్టేట్ ఇంచార్జ్, సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మీ శుభాకాంక్షలు తెలిపారు.పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివభాగ్యారావు బహుజన్‌గారు అభినందనలు తెలియజేశారు.ఈసమావేశానికి స్టేట్ కో ఆర్డినేటర్ K.Ravi Kumar అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో స్టేట్ కొ ఆర్డినేటర్ నమ్మి.అప్పారావు ,పార్స్ ట్రెజరర్ గురజాల.శ్రీనివాసరావు ,, స్టేట్ ఉపాధ్యక్షులు పిల్లి రాజు, నరసరావుపేట పార్లమెంట్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కాశిమాల .విజయకుమార్,రత్నశ్రీ,స్టాలిన్,గోన మరియమ్మ,నాగబాబు,చెవుల.కోటేశ్వరరావు, దెబోరా,మరియు జిల్లా, అసెంబ్లీ,మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు....



## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.2,000/- స్పాన్సర్ షిప్ ప్రకటించిన పార్స్ ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ రత్నశ్రీ



తాడికొండ 17 ఏప్రిల్ (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్‌ప్రశ్న మాది లక్ష మీది" అనే కార్యక్రమానికి పార్స్ ఏపీ ఏపీ వైస్ ప్రెసిడెంట్ రత్నశ్రీ రూ.2,000/- స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ బహుజనులందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.

# పాడేరులో భారీ వర్షం



పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఆదివారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటన్నర సేపు ఎడతెరిపి లేకుండా వాన పడింది. ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఏజెన్సీలోని వాతావరణం గత నాలుగు రోజులుగా మారిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాయడం, మూడు గంటల తరువాత ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురవడం సాధారణమైపోయింది. ఆదివారం కురిసిన వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. గెడ్డలు, వాగులు పొంగి ప్రవహించాయి. కాగా హుకుంపేట మండలంలో ఆదివారం మధ్యాహ్నం వడగళ్ల వాన కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాధారణంగానే ఎండకాయగా, ఆ తరువాత మూడు గంటల వరకు వడగళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. సీలేరులో ఆదివారం సాయంత్రం ఒక మోస్తరు వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.

# నాయకులకు అధికారం శాశ్వతం కాదు: సిద్దు



కావలి ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి :ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎలెక్షన్ లు వస్తుంటాయి.పార్టీలు మారుతుంటాయి కాని నాయకులకు మాత్రం అధికారం శాశ్వతం కాదని పవన్ ఫ్యాన్స్ నేత సిద్దు తెలిపారు. శనివారం సాయంత్రం బ్రిడ్జ్ సెంటర్లో యువత మేలుకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో యువకుల బలం ఓటు అనే ఆయుధంతో అవినీతి పరులకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.భారతదేశంలో ఏ కులమైన , నాయకులైన ,అధికారులైన ,పౌరుడైన డా.బి.ఆర్. అంబేద్కర్ వ్రాసినటువంటి రాజ్యాంగంలోనే పని చేయాలని తెలిపారు. కానీ మన కావలిలో కొందరి అవినీతి పరుల రాజ్యాంగ నడుస్తుందని అన్నారు. కొంతమంది చోటా నాయకులు ,తాత్కాలికమైనటువంటి నాయకులను అడ్డుపెట్టుకొని అధిచేస్తాం ,కొడతామని అంటున్నారని ,తమరు కొడితే ఇక్కడ ఎవరు గాజులు తొడుక్కోలేదని తాను కూడా ఎదురుచూస్తున్నని సవాల్ విసిరారు.తనతో ఎందుకు పెట్టుకున్నానా అనేలే చేస్తానని హెచ్చరించారు.ఎవరికి భయపడే ప్రసక్తే లేదని ఎందాకైనా పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నెల్లూరుజిల్లాలో ,కావలి మొదటగా ఓటమి చవిచూస్తుందని జోస్యం చెప్పారు. యువకులు మేలుకొని అవినీతి పై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# భారత ఉపరాష్ట్రపతి కృష్ణాజిల్లాలో రెండు రోజుల పర్యటన



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్17:బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గన్నవరం విమానాశ్రయంలో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కు ఘన స్వాగతం పలికిన గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్,మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ,జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తదితర నాయకులు విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన నేరుగా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ కు బయల్దేరి వెళ్లిన భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రెండు రోజులు కృష్ణా జిల్లాలో పర్యటన చేయనున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

# ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి జగన్



నరసాపురం, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : అనారోగ్య కారణంతో పేదవారు మరింత పేదవారు కాకూడదని ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన నున్నా సౌజన్యకు రూ. 55000, ముత్యాలపల్లి దుర్గాభవానికు 1లక్ష, తాడి చంద్రసువర్ణకు 12 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబుతో కలిసి అందించారు. ఈ సంధర్భంగా ఆయా కుటుంబాలలో అనారోగ్యానికి గురైన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. .వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నామని సుమారు 2,400 జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగిందని ఆరోగ్యశ్రీని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సంధర్భంగా తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆరోగ్యానికి భద్రత కల్పిస్తున్నామని వైద్యానికి పెద్దపీట వేస్తూ వైద్యాన్ని పేదలకు మరింత అందుబాటుకి తెస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంలో ఆరోగశ్రీని పూర్తి బలోపేతం చేసామని గత ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసాయని ఈ సందర్భంగా ముదునూరి విమర్శించారు. డెంగ్యూ,మలేరియా,టైపాయిడ్,కోవిడ్ వంటి జబ్బులను ఆరోగ్యశ్రీ లో చేర్చడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దొంగ మురళీకృష్ణ, ఉంగరాల రమేష్, తాడి లక్ష్మణరావు, నక్కా లక్ష్మీనారాయణ, కాకిలేటి ఆనంద్, అంతర్వేది నాగేశ్వరరావు, పాలంకి చిన్న, చల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆర్థిక వృద్ధిపై డిస్కస్ చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

బోరిస్ జాన్సన్ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. అతను మరియు ప్రధాని నరేంద్ర మోడీ ఏప్రిల్ 22 న ఢిల్లీలో చర్చలు జరపనున్నారు. గత సంవత్సరం కరోనావైరస్ మహమ్మారి కారణంగా బోరిస్ జాన్సన్ భారతదేశానికి రావాల్సిన పర్యటన రద్దు చేయవలసి వచ్చింది. గత మేలో రెండు దేశాలు బ్రిటన్‌లో 530 మిలియన్ పౌండ్ల కంటే ఎక్కువ భారతీయ పెట్టుబడితో కూడిన భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. జాన్సన్ అత్యాధునిక శాస్త్రం, ఆరోగ్యం, సాంకేతికతపై మరింత పెద్ద పెట్టుబడి.. కొత్త సహకారాన్ని ప్రకటించాలని భావిస్తున్నట్లు డౌనింగ్ స్ట్రీట్ తెలిపింది.

# 48 గంటల వ్యవధిలోనే ముద్దాయి ని అరెస్టు చేశాం

## పల్నాడు జిల్లా ఎస్పి రవి శంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా .సత్తెనపల్లి.ఏప్రిల్ 17.(ప్రజాపాలన ప్రతినిధి) :48 గంటల వ్యవధిలోనే ముద్దాయిని మా పోలీస్ అధికారులు అరెస్ట్ చేశారని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ ఐపీఎస్ తెలిపారు.సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లిమహిళపై హత్యయత్నానికి పాల్పడిన నిందితుడి అరెస్టుకు సంబంధించిన వివరాలనులి ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లిపల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి, ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సత్తెనపల్లి పట్టణ సీఐ యు .శోభన్ బాబు మరియు వారి సిబ్బంది ది.14-04-2022వ తేదీన సాయంత్రము షుమారు 5 గం.ల సమయములో మహిళపై హత్యాయత్నము చేసిన కేసులో ముద్దాయిని అరెస్టు చేయడమైనదని అన్నారు.

ముద్దాయి వివరములు కన్నేకంటి తులసిరావు, %వా/శీ% నరసయ్య, 28 సం.లు, కులము: మాల, వృత్తి: డ్రైవర్, %=/శీ%. డోర్ నంబరు. 2-3/1, లూథరన్ చర్చి ఎదురు, గురజాల టౌన్. ఈ కేసు వివరములు 14-04-2022వ తేదీన సాయంత్రము షుమారు 5 గంటల సమయములో సత్తెనపల్లి పట్టణములో 13వ వార్డు, పార్క్ ఏరియా లో గల జనసేన పార్టీ కార్యాలయ భవనము ఎదురు గల ఇంటిలో అద్దెకు ఉన్నున్న బీ ఫాతిమా తో సహజీవనము చేస్తున్న తులసిరావు బీ ఫాతిమా గొంతు కత్తితో కోసి పారిపోయినాడని తెలిపారు.

ఈ హత్య చేయుటకు గల కారణాలు దాచేపల్లి గ్రామమునకు చెందిన షేక్ బీ ఫాతిమా 24 సం.లు అను మహిళ మొదటి భర్త నుండి ఒక సంవత్సరము క్రితం %శీ% విడాకులు పొందిన ఆమెకు కన్నేకంటి తులసిరావు, సత్తెనపల్లి లో %ూూూా=ుజ% డిపో లో పార్కింగ్ డ్రైవర్ గా పనిచేస్తూ పరిచయమై ఆమె తో బాగా సన్నిహితము ఏర్పడినది. ఆమెను పెళ్ళిచేసుకుంటాను అని చెప్పి ఆమె తో కలిసి సత్తెనపల్లి లో గత 6 నెలలుగా రంగా కాలని మరియు కృష్ణవేణి కాలేజి ఏరియా లలో అద్దెకు ఉంటూ, సహజీవనము చేస్తూ, ప్రస్తుతము ఒక నెల నుండి సత్తెనపల్లి పట్టణములో 13వ వార్డు, పార్క్ ఏరియాలో గల జనసేన పార్టీ కార్యాలయ భవనము ఎదురు గల ఇంటిలో అద్దెకు ఉంటున్నట్లు, గత కొద్ది రోజులుగా బీ ఫాతిమా, తులసిరావు తో తనని పెళ్ళి చేసుకోమని అడిగేదని తెలిపారు.

ఈ విషయములో తరచూ ఇరువురి మధ్య గొడవలు జరిగేవి. బీ ఫాతిమా వేరే వారితో అక్రమ సంభందాలు పెట్టుకుందని అనుమానము పెంచుకొని అలాగే తనని పెళ్ళి చేసుకొమని వేధిస్తున్న ఫాతిమాని అడ్డు తొలగించుకోవాలని పథకము వేసుకొని, ది.14-04-2022వ తేదీన సాయంత్రము షుమారు 5 గంటల సమయములో తులసిరావు ఇంటికి రాగా అతనిని పెళ్ళి గురించి బీ ఫాతిమా గట్టిగా అడుగగా, తులసిరావు కు పెళ్లై భార్య, పిల్లలు ఉన్నట్లు పెళ్ళి చేసుకోవడము కుదరదని చెప్పి, అనుకున్న పథకము ప్రకారము తనతో తెచ్చుకున్న కత్తితో బీ ఫాతిమా గొంతు కోసి పారిపోయినాడు. ఈ సంఘటన పై సత్తెనపల్లి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు మొదలుపెట్టి, డి.ఎస్.పి సత్తెనపల్లి పర్యవేక్షణలో సీఐ సత్తెనపల్లి టౌన్ ఆధ్వర్యములో ప్రత్యేకమైన పోలీస్ టీమ్ లు ఏర్పాటు చేయడమైనదని, ది.16-04-2022వ తేదీన రాత్రి ముద్దాయి అయిన కన్నేకంటి తులసిరావు ఆచూకి గురించి పోలీసువారికి రాబడిన విశ్వసనీయ సమాచారము మేరకు సత్తెనపల్లి పట్టణము నందలి నరసరావుపేట రోడ్డులో గల చెక్ పోష్టు వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడమైనదని తెలిపారు. ఈ కేసు జరిగిన 48 గం.ల లోనే ముద్దాయిని మా పోలీస్ అధికారులు అరెస్ట్ చేయడమైనది. కేసు దర్యాప్తు వేగంగా జరిపి నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సత్తెనపల్లి పట్టణ సీఐ శోభన్ బాబు కి,వారి ఎస్సైలు అమీనుద్దీన్,రఘుపతి మరియు సిబ్బందికి నా అభినందనలు అని పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి తెలిపారు.

## కళ్యాణ వేంకటేశ్వరునికి వెండి కిరీటం బహూకరణ



రాజమహేంద్రవరం : ప్రజాపాలనప్రతినిధి:స్థానిక శ్రీ వేంకటేశ్వరా ఆనం కళాకేంద్రం ఆవరణలో వేంచేసి యున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి రాజమహేంద్రవరం తాడితోట కర్రి సూరారెడ్డి క్లాత్ కాంప్లెక్స్ (సి-1) జగన్ ఫ్యాబ్రిక్స్ అధినేత (వస్త్రవ్యాపారి) గుద్దంటి జగన్నాధం(జగన్), దుర్గాదేవి దంపతుల సౌజన్యంతో స్వామివారికి కేజీ ముప్పావు వెండితో తయారు చేయించిన వెండి కిరీటాన్ని ఆలయ వ్యవస్థాపకులు రౌతు సూర్యప్రకాశరావు చేతులమీదుగా బహూకరించారు. రాజముడి కిరీటం, మకర కుండలాలు, తురాయి స్వామివారికి బహూకరించిన అనంతరం ప్రధానార్చకులు వాడపల్లి శ్రీనివాసాచార్యులు ఆభరణాలను స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాజమహేంద్రవరం పెద్దిబొట్ల శ్యెలజబృందం వారిచే సంకీర్తన కచేరి అనంతరం రాఘవేంద్ర పద్మనాభ తీర్థభజన మండలి వారిచే విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగింది. భక్తులకు తీర్థ, ప్రసాదాలు వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విఎస్ఎస్ కృష్ణకుమార్, వాకచర్ల కృష్ణ, తలువూరి ప్రసాద్, నీలం గణపతి, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి:తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తెలు గు యువత రాష్ట్ర అధ్యక్షులు జయరాం హైదరాబా దు నుండి అమరావతి వరకు ప్రారంభించిన సైకిల్ యాత్ర కు ఆంధ్ర బోర్డర్ గరికపాడు వద్దటిడిపి జాతీ య కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపా ల్ (తాతయ్య)స్వాగతం.పలికారు ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించాలి

### డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్



నరసరావుపేట.ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు వారి వివిధ సమస్యల పరిష్కారం కొరకు స్పందన కార్యక్రమానికి వస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని దళిత బహుజనులహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు.ఈరోజు స్థానిక నరసరావుపేటలోని పల్నాడు రోడ్ లో గల డీబీహెచ్ పీయస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ గత సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై 80 అర్జీలు వచ్చాయని అధికారులు ప్రకటించారని ఆయా అర్జీలతో సుమారుగా 100మందికి పైగా కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చారని పల్నాడు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి కనీసం త్రాగునీరు అందుబాటులో లేక అర్జీదారులు ఇబ్బందులు పడ్డారని కొంతమంది అర్జీదారులు చిన్నపిల్లలను ఎత్తుకొని వచ్చారని వారికి కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా సరిపడ లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ,వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంచినీరు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారని ప్రస్తుత సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై వచ్చేవారికి కనీసం త్రాగునీరు,కూర్చోవడానికి కుర్చీలు,కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నీడ కొరకు టెంట్ ను అధికారులు ఏర్పాటు చేయించాలని రమేష్ కుమార్ కోరారు.

## పేదవారి ఆకలి బాధలు తెలుసుకోవడమే రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.ఏప్రిల్ 17.(ప్రజాపాలన ప్రతినిధి) :బిపేదవారి ఆకలి బాధలు తెలుసుకోవటమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.శనివారం పట్టణంలో స్థానిక 34వ వార్డ్ బీసీ కాలనీ నందు టీడీపీ నాయకులు జాన్ సైదా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యి ముస్లిం సోదరులకు విందును వడ్డించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అందరూ పేదవారికి వీలైనంత సహాయ పడాలని సూచించారు.దృఢ సంకల్పంతో ప్రార్థించే ప్రతి ఒక్కరి సమస్యలను అల్లాహ్ తీరుస్తాడని,మనం చేసే కార్యాలను బట్టి కూడా మనకు ఫలితాన్ని ఆ దేవుడు అందిస్తారని తెలిపారు.పేదవారి ఆకలి బాధలు తెలుసుకోవడమే ఈ రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ పవిత్ర రంజాన్ మాసంలో అందరూ పేదవారికి వీలైనంత సహాయ పడాలని అన్నారు.మనం ఎంత సంపాదించినా చివరికి ఒట్టి చేతులతో వెళ్లాలని, ఉన్నన్ని రోజులు సమాజానికి కుటుంబానికి దేశానికి పనికొచ్చే విధంగా జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పమిడిమర్రి సైదా,జాన్ సైదా,అల్లా బక్షు,నాగూర్,మల్లి,రమేష్,మాబు, సైదవాలి,ఖలీల్,బాషా, వెంకటేశ్వర్లు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ను పునః ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రంలోని నరసరావుపేటలో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో ఉన్న స్విమ్మింగ్ ట్రైనింగ్ సెంటర్ ను ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పునః ప్రారంభించారు. కరోనా కారణంగా 2 ఏళ్లు మూతపడిన స్విమ్మింగ్ పూల్ ఈ ఏడాది ఉధృతి తగ్గడంతో స్టేడియంలో నూతన హంగులతో స్విమ్మింగ్ పూల్ ను పునః ప్రారంభించడం జరిగింది.అంతకు ముందు జిల్లా క్రీడా ప్రాంగణంలో వార్డ్ ఇంఛార్జిలు, పట్టణంలోని ప్రముఖ డాక్టర్లతో కలిసి వాకింగ్ చేశారు. అనంతరం షటిల్ ఆడి యువతను ఉత్సాహపరిచారు. అనంతరం జిమ్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులపై ఆరా తీశారు.

## దేవినేని నెహ్రూ వర్ధంతికి అన్నదాన కార్యక్రమం



పెనుగంచిప్రోలు ఏప్రిల్ 18 ప్రజాపాలన ప్రతినిధి:ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ దే వినేని రాజశేఖర్ (నెహ్రూ) 5వ వర్ధంతి సందర్భంగా వారి శిష్యుడు ఏలూరు శివాజీ, పెనుగంచిప్రోలు గ్రా మంలోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం వద్ద యాత్రికులకు పారిశుద్ధ్య కార్మి కులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించి, అనం తరం తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, కోదాడ గ్రామంలోని శెనగల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ మానసిక వికలాంగులు ఆశ్రమంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఏలూరు శి వాజీ మాట్లాడుతూ పెద్దాయన మమ్మల్ని విడిచి ఐదు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కూడా ఇప్పటికీ మా వెంటే ఉన్నట్లు ఉన్నదని, ఆయన ఆశీస్సులు నాకు ఎ ప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాం అనికొనియాడా రు,ఈ కార్యక్రమంలో యానాల సురేష్,లింగస్వామి, సాంబ, నాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఈస్టర్ పర్వదిన వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 17: గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో వాడవాడలా ఈస్టర్ పర్వదిన వేడుకలు క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారు. వేడుకల్లో భాగంగా చర్చిల్లో దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. గుడివాడ పట్టణం లో ప్రముఖమైన ఆర్సీఎం చర్చి ప్రాంగణంలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఫాదర్ విజయ్ కుమార్, గంటా ప్రవీణ్ మానవాళి సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రీస్తు దేవునికి పవిత్ర దివ్యబలిపూజ సమర్పించారు.

## ఈస్టర్ వేడుకల్లో ప్రభుత్వవిప్ సామినేనిఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి: ప్ర పం చవ్యాప్తంగా ఏసుక్రీస్తు పునరుత్థానుడైన రోజును ఈ స్టర్ గా పిలుస్తారు ఈ ఎస్ ఆర్ వేడుకలు ప్రపంచవ్యా ప్తంగా జరిగాయి దీనిలో భాగంగా ప్రభుత్వం సామి నే ని ఉ దయభానుపట్టణంలో ఆటోన గర్ ఆమోద స్పి న్నింగ్ మిల్ చర్చి నందుఈస్టర్ వేడుకల్లో పాలుపం చుకొని ఏ సుక్రీస్తు కృపకుపాత్రుడయ్యారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 18, ఏప్రిల్ 2022


## 'కుడి' వాదపు సుడిగుండంలో ఉక్కిరిబిక్కిరి!

'లౌకిక వాదపు ఉక్కపోత' అన్నాడు ఒక మిత్రుడు. మంచి పదప్రయోగం. మొన్నటి ఎన్నికల్లో, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో జనం బిజెపి మీద అంత అభిమానం చూపించడానికి కారణం, ఆ ఉక్కపోతను అధిగమించే ప్రయత్నమేనని ఆ మిత్రుడు అనుకుంటున్నారు. భారతీయ జనతాపార్టీ ప్రధాన భాగస్వామిగా మునుపు కూడా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి కానీ, 2014లో నరేంద్రమోదీ మొదటిసారి ప్రధాని అయినదగ్గర నుంచే కొత్త చరిత్ర మొదలయిందని, అంతకు ముందు ఆరున్నర దశాబ్దాలు రాజ్యం చెలాయించిన ఉదార, లౌకిక, వామపక్ష, దేశభక్తరాహిత్య వాదాలన్నీ తోకముడిచి, కుడి వాద ఆలోచనావిధానానికి కాలం మారిందని వాళ్లూ వీళ్లూ అందరూ అంగీకరిస్తున్నారు. ఏదీ ఒక్కరోజులో, ఆకస్మికంగా మారదు, క్రమపరిణామమేదో నేపథ్యంగా ఉంటుంది నిజమే కానీ, జనామోదాన్నీ, అంగ అర్థ బలాల్నీ, ఉద్వేగశీలతనీ మేళవించి భావ వాతావరణాన్ని, తీవ్రంగా మార్చే ప్రయత్నం మాత్రం ఈ ఏడేళ్లలోనే బలంగా జరుగుతోంది. అందుకే, సుప్రసిద్ధ చరిత్రకారిణి కంగనా రనౌత్ భారతదేశానికి 2014లోనే స్వాతంత్ర్యం వచ్చిందని అభిప్రాయ పడి ఉంటారు. విప్లవాలలో అయినా, యుద్ధాలలో అయినా, ఎన్నికలలో అయినా గెలిచిన పక్షాలు తమకు విశ్వసనీయతను, న్యాయబద్ధతను ఇచ్చే చరిత్రను రాసుకోవడం సహజం. కానీ, ఇప్పుడు రచనలో ఉన్న చరిత్ర, కేవలం అందుకోసమే కాదు, భవిష్యత్ పరిణామాలకు ప్రాతిపదికను కల్పించడానికి కూడా నిర్మిస్తున్నది. గతాన్ని, తాను తప్ప మిగిలిన శక్తులను కలగాపులగం చేసి, కొత్త కార్యకారణాలను నిర్వచిస్తున్నది. గతంలో ప్రభుత్వాల పాలనలోనో, సమాజంలోనో నిజంగా కానీ, బూటకంగా కానీ ఉండిన మంచి విలువలన్నిటినీ దోషులుగా బోనులో నిలబెట్టి, ఇప్పటి చీకటినే వెలుతురుగా భ్రమింపజేస్తున్నది. లౌకికవాదం నిజంగా అంత ఊపిరాడకుండా చేస్తున్నదా? అన్న ప్రశ్న వేసుకునే ముందు, అసలు లౌకికవాదం మన దేశంలో అమలులో ఉన్నదా అన్న ప్రశ్న రావాలి. మన దేశంలో సోషలిజం విఫలమయింది అని ఎవరైనా అంటే, ఎప్పుడైనా మన దేశంలో సోషలిజం ఏర్పడిందా అన్న సందేహం కలగాలి. లౌకికవాదంలో తమకు విశ్వాసం ఉన్నదని చెప్పుకునే ప్రభుత్వాలు, ఎప్పుడూ పరిపాలననుంచి మతాన్ని దూరంగా ఉంచలేదు. రాజకీయాలలో మతాన్ని వాడుకోకుండా ఉండలేదు. విద్యను కూడా మతరహితం చేయలేదు. మైనారిటీల సంక్షేమం కోసం కొన్ని మాటవరస చర్యలు తీసుకోవడం లౌకికవాదం ఎట్లా అవుతుంది? ఆ అరకొర సంక్షేమమే గిట్టనివారు, దేశాన్నంతా మైనారిటీలకు దోచిపెడుతున్నట్టు గగ్గోలు పెట్టడం, ఆ హడావిడికి కలవరపడి మెజారిటీ మతస్థుల మనోభావాలను కూడా రంజింపజేయడానికి ప్రయత్నాలు చేయడం, ఇదే కదా స్వాతంత్ర్యానంతర దశాబ్దాల చరిత్ర. అవసరమైనప్పుడల్లా, కాంగ్రెస్ ఆర్ఎస్ఎస్ కలసే పనిచేశాయి. జాతీయవాదాన్ని, మత జాతీయతను పెంచిపోషించడానికి రెండు సంస్థలూ పరస్పరం సహకరించుకున్నాయి. ఏ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వేదమంత్రాలు లేకుండా జరిగాయి? కులచిహ్నాలు, మత చిహ్నాలు ధరించకుండా సంచరిస్తున్న లౌకిక స్థలాలు ఏవి? ఇక, లౌకికవాదం ఉక్కపోయించింది ఎక్కడ? మెజారిటీ సమాజంలోని సకల రుగ్మతలూ సమసిపోయినట్టు, కుల మత అంతరాలే లేనట్టు, స్త్రీలకు అర్ధరాజ్యం రాసిచ్చినట్టు భావించుకుని, మైనారిటీల తలాక్ విడాకులకు, హిజాబ్ అభివృద్ధి నిరోధకతకు ఉక్కిరిబిక్కిరి కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. లౌకికవాదానికి చిరునామా అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, తాను తప్పు చేసిందా, ఒప్పు చేసిందా, లేదా బిజెపి తప్పు చేస్తోందా చెప్పదు. దానికి ఇప్పుడు 'హిందూత్వ' ఓట్లు కూడా కావాలి. మైనారిటీలతో కానీ, వారి ప్రాతినిధ్య పార్టీలతో కూడా ఎటువంటి బహిరంగ సంబంధం కనబడకూడదు. ఇక, లౌకికవాదాన్ని తమ పద్ధతిలో అర్థం చేసుకునే కమ్యూనిస్టులు, నిజంగానే తాము విఫలమయ్యామేమో, ఉక్కపోయిస్తున్నామేమో అని ఆలోచనలో పడ్డారు. మేం నాస్తికులము కాదు, స్వాములైనా సరే దేవుళ్లైనా సరే దర్శనాలు చేసుకుంటాము అని 'హిందూ' ఓట్ల కోసం తంటాలు పడుతున్నారు. ఉదారవాదులుగా కూడా మిగలడానికి సంకోచించే స్థితిలో ఉన్న ఎన్నికల కమ్యూనిస్టులను చూస్తే, చరిత్రకే జాలి కలుగుతుంది. ఎన్నికలలో మాత్రమే కాదు, నరేంద్రమోదీ భావజాల సర్జికల్ స్ట్రయిక్స్‌లో మరింతగా అణగారిపోతున్న రాజకీయ శక్తులను చూస్తే, ఈ ఏకఛత్రాధిపత్యం సుదీర్ఘమనిపిస్తుంది. పెట్టుబడిదారీ విధానంలోనే మిశ్రమ ఆర్థిక విధానం ఒక పద్ధతి. ఆరంభదశలో ఉన్న వ్యాపార సమాజంలో పెట్టుబడి పెట్టగల వ్యక్తులు, సంస్థలు పరిమితంగా ఉంటారు కాబట్టి, ప్రభుత్వాలే రంగంలోకి దిగి రకరకాల ఉత్పాదక సంస్థలను ఏర్పరుస్తాయి. అదొక సోషలిజం అయినట్టు, అది విఫలమై, ఆర్థిక సంస్కరణలు వచ్చినట్టు ఒక కథనం వ్యాపింపజేశారు. సరే, రష్యాలోనో, చైనాలోనో, వియత్నాంలో వర్తమాన సమస్యలకు కమ్యూనిస్టు పార్టీలను, సోషలిజాన్ని నిందిస్తే, ఒక అర్థముంది. కానీ, భారతదేశంలో సంక్షోభాలకు కూడా సోషలిజం కారణమా? బిజెపి, దాని పూర్వ రూపం జనసంఘం, తదితర మితవాద పక్షాలు మినహా, తక్కిన మధ్యేవాద రాజకీయపక్షాలన్నీ సోషలిస్టులూ కమ్యూనిస్టులేనా? పీవీ నరసింహారావూ మన్మోహన్ సింగ్ పాలనా కూడా సోషలిస్టు పాలనేనా? మన దేశంలోనే కాదు, అమెరికాలో కూడా వామపక్షమే సర్వరోగ కారణమనడం ఫ్యాషన్ అయిపోయింది. ప్రపంచం అంతా, విప్లవవాదాన్ని, సమానత్వ వాదాన్ని, పర్యావరణవాదాన్ని, ఉదారవాదాన్ని, సంక్షేమవాదాన్ని ఒకే గాటన కట్టి నిందించడం అలవాటయింది. ప్రజలు విశ్వసించేదే సత్యం అని సూత్రీకరించిన మితవాద మీడియా సిద్ధాంతి రోజర్ ఐల్స్, ఫాక్స్ చానెల్ ద్వారా తీవ్రఛాందసవాద, తీవ్రవాదరైటిస్టు వార్తా ప్రసారాలను ప్రారంభించాడు. తనది కూడా నిష్పక్షపాతమేనని, తక్కిన మీడియా అంతా లెఫ్ట్ పక్కన ఉన్నది కాబట్టి, తాను దాన్ని సమతుల్యం చేస్తున్నానని సమర్థించుకున్నాడు. అర్నబ్ గోస్వామి తరహా జర్నలిస్టులకు అతనే ఆద్యుడు. అమలులో లేని విలువ అమలులో ఉన్నట్టు చెప్పి, సమస్యలకు కారణంగా దాన్ని చూపించడం ఒక చమత్కారమైతే, ఆ నేరారోపణను ఖండించడానికి కానీ, ఆ విలువ పక్షాన మాట్లాడడానికి ఎవరూ లేకపోవడం మరొక ఆశ్చర్యం. తాము విశ్వసించని విలువను తమకు ఆపాదిస్తే దాన్ని కాదనడానికి కూడా గొంతుపెగలకపోవడం మరొక విచిత్రం. కాంగ్రెస్ పార్టీ లౌకికవాదం, సోషలిజం వంటివాటిని ఏదో పద్ధతిలో తన విలువలుగా చెప్పుకుంటూ వచ్చింది. ఆ గతాన్ని గర్వంగా సొంతం చేసుకోవడం కానీ, వర్తమానంలో వాటి కొనసాగింపును కోరుకోవడం కానీ చేయలేని దుస్థితిలో ఉన్నది. కశ్మీర్‌లో వేర్పాటు కోసం కానీ, స్వతంత్రం కోసం కానీ 30ఏళ్ల కింద మరోసారి రగిలిన మిలిటెన్సీని కాంగ్రెస్ పార్టీ ఏ రకంగానూ సమర్థించలేదు. నెహ్రూ కాలం నుంచి తాము మోసానికి, నమ్మకద్రోహానికి గురయ్యామని కశ్మీరీ ప్రజలు భావిస్తారు కూడా.

# సామాజిక విప్లవ దార్శనికుడు



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక విప్లవ దార్శనికుడు. సామాజిక పునాదిని మార్చే భారతదేశాన్ని మనకు అందించారు. కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్టు మానిఫెస్టో ఎంత విలువైందో అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన అంతే విలువైంది. డార్విన్ పరిణామ సిద్ధాంతం ఎంత విలువైందో అంబేద్కర్ రాసిన అస్పృశ్యులు ఎవరు, శూద్రులు ఎవరు కూడా అంతే విలువైంది. బెర్ట్రాండ్ రస్సెల్ రాసిన వెస్టన్ ఫిలాసఫర్స్ ఎంత మహోన్నత గ్రంథమో, అంబేద్కర్ రాసిన హిందూ మతంలోని చిక్కుముడులు కూడా అంతే విలువైనది. అందుకే ఆయన ప్రపంచ మేధావి అయ్యారు. ప్రపంచంలో 96 యూనివర్సిటీలు, హార్వార్డ్ యూనివర్సిటీ స్థాయిలో ఆయన పరిశోధనలు జరుగుతున్నాయి. 126 ఏళ్ళు అయినా ఆయన కీర్తి వన్నెతగ్గలేదు. అందుకే అంబేద్కర్ ఈ యుగకర్త. మేధో సంపత్తితో పాటు నిర్మాణ దక్షత, ఆచరణ ఆయన సొంతం. అంబేద్కర్ జ్ఞానతృష్ణ, పుస్తకాభిలాష మహోన్నతమైనది. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మూడు యూనివర్శిటీల నుంచి చరిత్ర, అర్థశాస్త్రం, రాజకీయ శాస్త్రం, రాజ్యాంగాలలో ఉన్నత డిగ్రీలను అందుకున్నారు. సుమారు ఏడు భాషలలో పాండిత్యం సంపాదించారు. 1929-1936 కాలంలో రాజ్యాంగబద్ధంగా దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పోరాటం చేశారు. ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా, విశ్వవిద్యాలయాచార్యునిగా, రచయితగా, పోరాట వీరునిగా, రాజనీతిజ్ఞునిగా, ఆయన సామాజిక వాస్తవికత నుంచి అభివృద్ధి చెందడం వలన, ఆయన రూపొందించిన దర్శనం కూడా ఆచరణ యోగ్యంగా రూపొందింది. మానవుడు కేంద్రంగానే తత్వశాస్త్రాన్ని అభివృద్ధి చేశారు. మనిషిని కొలిచేది 'ప్రతిభే', పుట్టుక కాదు అని అంబేద్కర్ తేల్చారు. ఎంతటి ప్రతిభావంతుడైనా హీన కులంలో పుట్టినట్లయితే అదే దృష్టితో చూడటం వలన అతని ప్రతిభ వికసించడం లేదు. ఒక మనిషికుండే మానవ విలువ అతని పుట్టుక వలన కుదించబడుతుంది. ఈ విషయాన్ని తాత్విక పునాదుల నుంచే గాక తన వైయక్తిక సామాజిక జీవనం నుంచి కూడా ఆయన అధ్యయనం చేశారు. ఒక అస్పృశ్య కులం నుంచి పుట్టినవాడు మేధావిగా, నాయకుడిగా ఎదగడానికి ఎన్నెన్ని అడ్డంకులు వస్తాయో ఆయన తన జీవిత గమనంలో తెలుసుకున్నారు. ఆ విధంగా అర్థం చేసుకోవడం వలన ఆయన సుప్రసిద్ధ ప్రజాస్వామ్యవాదిగా, విశాల మానవతావాదిగా ఎదిగారు. మానవతావాదం, సాంఘిక ప్రయోజనం, సాంఘిక న్యాయం ఈ మూడింటికి ఆధారాలను బుద్ధుని ధర్మం నుండే గ్రహించారు. అంబేద్కర్ తత్వశాస్త్రంలో 'నైతికత' ముఖ్యం. అంబేద్కర్ బౌద్ధ ధర్మ స్వీకారం ఆయన తీసుకువచ్చిన తాత్విక విప్లవంగా గుర్తించబడింది. మెజార్టీ వర్గ సమాజం ఈ సంఘటనకు కదిలిపోయింది. 'భారతదేశంలో దళితులందరూ బౌద్ధ ధర్మాన్ని స్వీకరిస్తే భారత సామాజిక వ్యవస్థలో పెనుమార్పులు సంభవించి మెజార్టీ వర్గం మైనారిటీలో పడిపోతుంది. వారు ఏ కులం పునాదుల మీద వ్యవస్థను నిర్మించారో ఆ వ్యవస్థలో సమూలమైన మార్పులు ఆవిర్భవిస్తాయి' అని ఆయన విశ్వసించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బౌద్ధ ఆలోచనా క్రమంలో విద్యాలయాల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఆయన చెప్పింది బౌద్ధమతం కాదు. బౌద్ధ ధర్మం అంటే మానవతా ధర్మమే. ఆయన బుద్ధుణ్ణి హీనయానులు, మహాయానులు చెప్పినట్లు చెప్పక ఒక తాత్విక విప్లవవాదిగా చెప్పారు. సామాజిక వ్యవస్థ పునర్నిర్మాణానికి ప్రత్యామ్నాయాలన్నింటినీ శక్తిమంతంగా ప్రారంభించారు. సామాజిక పునరుజ్జీవన కార్యక్రమానికిచ్చిన విలువ ఆయన ఆరోగ్యానికి ఇవ్వలేదు. కార్ల్‌మార్క్స్ రాసిన వర్గపోరాట సిద్ధాంతం, దానికి పునాదైన గతితార్కిక భౌతికవాదం ప్రపంచం మొత్తాన్ని పరిణామానికి గురిచేస్తున్నప్పుడు భారతదేశంలో బౌద్ధ విప్లవం పరిణామాన్ని తేగలుగుతుందా? బౌద్ధంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ విప్లవానికి సంబంధించిన ప్రణాళిక ఉందా? అనే ప్రశ్న వచ్చింది. అందుకే ఆయన ఈ విషయం మీద సమగ్రంగా చర్చించారు. అంబేద్కర్ మానవ పరిణామ శాస్త్రాన్ని శాస్త్రీయంగా చెప్పారు. అంబేద్కర్‌ది నిష్పాక్షికమైన దృష్టి. ఆయన ఏ అంశాన్నీ ఒక వర్గాన్నే దృష్టిలో పెట్టుకొని ఎప్పుడూ చెప్పలేదు. ఆయన మేధోసంపన్నతలో సామాజిక, ఆర్థిక సమతుల్యతకు సంబంధించిన తాత్వికత ముఖ్యమైనది. ఆయన ఏమి చెప్పినా రక్తపాతం లేకుండా జరగాలని, దానికి సంబంధించిన ప్రజా ఉద్యమం, ఒత్తిడి, తర్కం, వాదం, విశ్లేషణలను ముందుకు తీసుకెళ్ళారు. తన ప్రతిభా సంపత్తులను సమస్య మూల కారణాన్ని వెతకడానికి వినియోగించి సఫలీకృతులయ్యారు. ఈ అసమానతలకు మూలం కులమని, అది భౌతికంగా లేదని, భావనలో, విశ్వాసంలో ఉందని, కులానికి మూలమైన మతం, దాని పునాదుల్ని తొలిచివేయకుండా భారతదేశ విముక్తి సాధ్యం కాదని స్పష్టంగా చెప్పారు. భారతదేశంలో ప్రారంభమైన ఏ విప్లవం అయినా అది కులం ఊబిలోనే సతమతం అవుతుంది. కులానికి పునాది అయిన మతాన్ని విస్మరించి మనం ఉపరితలంలో ఎంత మాట్లాడుకున్నా మూలం ఘనీభవిస్తూనే ఉంటుంది. మళ్ళీ భారతదేశాన్ని పునర్నిర్మించాలంటే అంబేద్కర్‌ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఇక్కడే తప్పనిసరి అవుతుంది. అంబేద్కర్ ఇలా అన్నారు.. అధికారంలో ఉన్న వ్యక్తులు దేశ ప్రయోజనాల పట్ల నిర్ద్వంద్వమైన నిబద్ధత కలిగి ఉండేటువంటి ప్రభుత్వం మనకు కావాలి. న్యాయాన్ని ఇచ్చే సామాజిక, ఆర్థిక నియమావళిని సవరించేటటువంటి ప్రభుత్వం మనకు కావాలి. విప్లవం రక్తపాతం లేనిదైనా, ఉన్నదైనా దాని కారణంగా వచ్చే మార్పు మాత్రం అస్థిరం. ఈ ప్రక్రియలో చోటుచేసుకునే అయోమయం, విధ్వంసం భారీగా ఉంటాయి. దళితుల ఆర్థిక, సాంఘిక హక్కుల కోసమే గాక వారి రాజకీయ హక్కుల కోసం కూడా చారిత్రాత్మకమైన పోరాటాన్ని ఆయన గావించారు. రాజకీయంగా దళిత జాతులకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ప్రయత్నించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, ఆదర్శం, నిజాయితీ, నీతి చాలా అవసరంగా చెప్పి ఆచరించారు. ఆయన ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, నైతిక విప్లవాలు ఈనాటికీ అవసరం అయ్యాయి. రాజకీయ పార్టీలు ఆయన్ని దేవుడిగా చేసి కొలవడం వల్ల ప్రయోజనం లేదు. నైతిక రాజకీయ విప్లవం కోసం ఈ యుగకర్తను ఆచరించవలసిన చారిత్రక సందర్భం.


**డాక్టర్ కత్తి పద్మారావు**
**9849741695**


# 'మాస్కోవా' ఏం చెబుతోంది?



'మీకు మీ గురించీ తెలియాలి... శత్రువు గురించీ తెలియాలి. అది కొరవడితే ప్రతి యుద్ధంలోనూ ఓటమి తప్పదు' అంటాడు చైనా పురాతన సైనిక నిపుణుడు సన్ ట్జూ. ఉక్రెయిన్‌పై వెనకా ముందూ చూడకుండా విరుచుకుపడి దురాక్రమణకు సిద్ధపడిన రష్యాకు తన గురించి మాత్రమే కాదు... తన ప్రత్యర్థి గురించి కూడా ఏమీ తెలియదని ఇప్పటికే అందరికీ అర్థమైంది. ఈలోగా దురాక్రమణ యుద్ధం మొదలై యాభై రోజులు కావొస్తున్న తరుణంలో నల్ల సముద్రంలో లంగరేసిన రష్యా యుద్ధనౌక 'మాస్కోవా'లో గురువారం ఉదయం హఠాత్తుగా పేలుళ్లు సంభవించి కుప్పకూలింది. ఉక్రెయిన్ దళాల దాడిలో అది నాశనమైందా... లేక అగ్ని ప్రమాదమే దాన్ని దహించిందా అన్నది వెంటనే తెలియకపోయినా ఈ ఉదంతం రష్యా సామర్థ్యాన్ని సందేహాస్పదం చేసింది. మాస్కోవా రష్యా అమ్ములపొదిలో ప్రధానమైన యుద్ధ నౌక. 16 సూపర్ సోనిక్ దీర్ఘ శ్రేణి క్షిపణులను మోసుకెళ్లగల, ప్రత్యర్థులపై అవిచ్ఛిన్నంగా ప్రయోగించగల సామర్థ్యమున్న యుద్ధ నౌక. 2015లో సిరియా సేనలకు మద్దతుగా రష్యా సైన్యం దాడులు నిర్వహించినప్పుడు, అంతకు చాన్నాళ్లముందు 2008లో దక్షిణ ఒసేతియా, అబా?జియా ప్రాంతాలపై రష్యా నిప్పుల వాన కురిపించినప్పుడు మాస్కోవా పాత్రే ప్రధానమైనది. ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడి నల్ల సముద్రంలోకి ఆ దేశ నావికాదళం ప్రవేశించకుండా చూడటంలోనూ మాస్కోవాదే కీలకపాత్ర. పైగా ఈ మహమ్మారి నౌకను ముంచింది ఉక్రెయిన్‌కు చెందిన చిన్నపాటి మానవరహిత యుద్ధ విమానం అంటున్నారు. మాస్కోవా లాంటి భారీ యుద్ధ నౌకను ఇలా దెబ్బతీయడం అసాధారణమైంది. ఆ నౌకను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు అందులో పటిష్టమైన ఆత్మరక్షణ వ్యవస్థ ఉంటుంది. వాయుమార్గంలో రాగల ఎలాంటి ప్రమాదాన్నయినా దూరంలో ఉండగానే రాడార్‌లు పసిగడతాయి. ఆ వెంటనే ఆత్మరక్షణ వ్యవస్థ అప్రమత్తమై క్షిపణుల్ని ప్రయోగించి వాటిని ధ్వంసం చేస్తుంది. కానీ ఉక్రెయిన్ వ్యూహం ముందు మాస్కోవా నిస్సహాయగా మారింది. దాడి జరిగిన రోజు ఆ ప్రాంతంలోని కల్లోల వాతావరణాన్ని ఉక్రెయిన్ సానుకూలంగా మలుచుకుని దొంగ దెబ్బ తీయగలిగిందంటున్నారు. ఈ కథనాలు నిజమే అయితే మాస్కోవాతోపాటు రష్యా పరువు కూడా నల్లసముద్రం పాలైనట్టే. నల్ల సముద్ర ప్రాంతం రష్యాకు అనేకవిధాల కీలకమైనది. అటు మధ్యధరా సముద్రంలోకి ప్రవేశించేందుకు ఉపయోగపడటంతోపాటు ఇటు నాటో దేశాలతో అదొక తటస్థ ప్రాంతంగా ఉంటున్నది. నల్లసముద్రానికి తూర్పున రష్యా, జార్జియా, దక్షిణాన టర్కీ, పశ్చిమాన రుమేనియా, బల్గేరియాలుంటే... ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లో ఉక్రెయిన్ ఉంటుంది. అక్కడ రష్యా యుద్ధ నౌకల సంచారానికి రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అనేకానేక రష్యా యుద్ధ నౌకలు మోహరించి ఉండే ప్రాంతంలో ఒక ప్రధాన యుద్ధ నౌకను గురి చూసి కొట్టడమంటే మాటలు కాదు. ఏం మాట్లాడాలో తెలియని అయోమయ స్థితిలో రష్యా పడిపోవడం స్పష్టంగా కనబడుతోంది. నౌకలో ఉంచిన ఆయుధాలు పేలడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుందనీ, నౌకలో ఉన్న 500 మంది నావికాదళ సభ్యులనూ సురక్షితంగా తీసుకురాగలిగామనీ రష్యా అధికారికంగా చెబుతోంది. క్షిపణి వాహకాలు సురక్షితంగా ఉన్నాయంటున్నది. గత నెలలో రష్యా ఆక్రమించుకున్న బెర్డిన్స్క్‌లోని అజోవ్ నౌకాశ్రయంలో ఉన్న ఆ దేశ యుద్ధ నౌకను ధ్వంసం చేశామని ఉక్రెయిన్ ప్రకటించింది. కానీ ఇంత వరకూ దానిపై రష్యా పెదవి విప్పలేదు. మాస్కోవా ఉదంతం అనేకవిధాల రష్యాను కుంగదీసింది. నల్ల సముద్ర ప్రాంతంలో రష్యా మోహరించిన నౌకలను చూసి నాటో దేశాలు బెంబేలెత్తేవి. దాంతో లడాయి బయల్దేరితే అది సమస్యాత్మకమవుతుందని భయపడేవి. రష్యా సైతం అక్కడి నౌకా శ్రేణులను గర్వకారణంగా భావించుకునేది. కానీ మాస్కోవా దెబ్బతినడంతో అదంతా గాలికి కొట్టుకుపోయింది. ఈ ఉదంతం వల్ల ఆ దేశం పైకి కనిపించేంత శక్తిమంతమైనది కాదనీ, దానికి యుద్ధ సంసిద్ధత సరిగా లేదనీ అందరికీ తేటతెల్లమైంది. అలాగే రష్యా తయారీ రక్షణ సామాగ్రి సామర్థ్యాన్ని మాస్కోవా ఉదంతం ప్రశ్నార్థకం చేస్తున్నది. ఏ దేశం ఉత్పత్తి చేసే రక్షణ సామగ్రికి ఏపాటి శక్తిసామర్థ్యాలున్నాయో నిగ్గుతేలేది యుద్ధ భూమిలోనే. ఆచరణలో ఏదైనా సరిగా అక్కరకు రావడం లేదని తేలితే ఆ రక్షణ సామగ్రికి గిరాకీ పడిపోతుంది. ఇప్పుడు మాస్కోవా ఉదంతం రష్యా తయారీ యుద్ధ నౌకల విషయంలో అలాంటి సందేహాలనే రేకెత్తిస్తోంది. వర్తమాన నాగరిక యుగంలో యుద్ధాలు దేనికీ పరిష్కారం కాదు. దురాక్రమణ ప్రారంభించిన నాటినుంచీ ఆంక్షల చట్రంలో చిక్కుకుని రష్యా ఆర్థికంగా విలవిల్లాడుతోంది. ఇప్పుడిప్పుడే దాని తాలూకు సెగలు అక్కడ కనబడుతున్నాయి. తనకున్న అపార చమురు, సహజవాయు నిక్షేపాలను ఎగుమతి చేస్తూ లక్షలాదిమందికి ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థికంగా సుస్థిరమైన స్థానంలో ఉన్న రష్యాకు ఈ దురాక్రమణ గుదిబండలా మారింది. అటు రష్యా దాడుల పరంపరతో ఉక్రెయిన్ జనావాసాలన్నీ నాశనమవుతున్నాయి. వేలాదిమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ అన్నివిధాలా దెబ్బతింది. ఇప్పటికైనా యుద్ధం వల్ల కలిగే అపారమైన నష్టాన్ని అందరూ గుర్తించాలి. ఇదిలాగే కొనసాగితే మూడో ప్రపంచ యుద్ధంగా ముదిరి, అణ్వాయుధాల ప్రయోగం వరకూ పోయే ప్రమాదం ఉన్నదని అమెరికాతోసహా అందరూ అర్థం చేసుకోవాలి. ఆయుధ సరఫరా కాదు... తక్షణ శాంతికి మార్గం వెదకాలని గ్రహించాలి.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

## మంత్రులు పెద్దిరెడ్డి, కారుమూరి



ఉండి, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి వ్యక్తిలో భక్తితో పాటు సేవాభావం ఉన్నపుడే ఆ జీవితానికి అర్థం పరమార్థం ఉ ంటుందని రాష్ట్ర విద్యుత్, ఫారెస్ట్, పర్యావరణ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం యండగండి శ్రీ పోలేరమ్మ విగ్రహా ప్రతిష్ట, నూతనఆలయ ప్రారంభోత్సవం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర స్వరస్వతి స్వామి, వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని రాష్ట్ర విద్యుత్, ఫారెస్ట్, పర్యావరణ, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏపి మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు , రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావులు అన్నారు. మాజీమంత్రి, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు మాట్లాడుతూ గ్రామదేవత, ఇలవేల్పు పోలేరమ్మ అమ్మవారి అనుగ్రహం రాష్ట్ర ప్రజందరి పైనా ఉండాలని, పాడిపంటలు, సుఖ సంతోషాలతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని అన్నారు. ప్రస్తుతం ఉన్న అమ్మవారి ఆలయం పల్లంలో ఉండటం వల్ల వర్షాకాలంలో అమ్మవారిని దర్శించుకునే భక్తులు ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ఇబ్బందులు లేకుండా ఆలయ పునర్నిర్మాణం చేపట్టామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఏపి మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజులు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళని ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ పథకం ప్రవేశపెట్టినా నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఆ పథకాన్ని అమలు చేస్తారని అన్నారు. యండగండి గ్రామంలో రూ 2 కోట్లతో సిసి డ్రైన్ల నిర్మాణానికి, రూ. 73 లక్షలతో రెండు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన శిలాఫలకాన్ని శాసనమండలి చైర్మన్, మంత్రులతో కలసి శాసనసభ్యులు చెరుకువాడ. శ్రీ రంగనాథరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మంతెన. రామరాజు, డాక్టరు నిమ్మల రామానాయుడు, శాసనమండలి సభ్యులు వంతెన. వెంకట సత్యనారాయణరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు,డిసిసిబి చైర్మన్ పి.వి.యల్. నరసింహారాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, ఉండి నియోజవర్గ ఇన్చార్జి గోకరాజు రామరాజు, తహాశీల్దారు ఏ. కృష్ణజ్యోతి, గ్రామ సర్పంచ్ గోగుల మండ చిన్నకృష్ణమూర్తి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి జోగి రమేష్ సామినేని ఉదయభాను ఆత్మీయ కలయిక



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల చోటు చేసుకున్న మంత్రివర్గ మార్పులలో ఉమ్మడి కృష్ణా జిల్లాకు మంత్రిగాజోగి రమేష్ కుఅవకాశం దక్కింది అయితే జోగి రమేష్ కు రాజకీయ పరిచయం చేసింది సలహాలు సూచనలు ఇచ్చింది సామినేని ఉ దయభాను కాబట్టి గురువుని మర్చిపోకుండా మంత్రి మంత్రి స్థానంలో ఉన్నప్పటికీఉదయభానుని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సామినేని దంపతులు వద్ద ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సంద ర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూనేను ఇంతటి వా డ ని అవటానికి కారణం నా రాజకీయ గురువు సా మి నేని ఉదయభానని అయన అడుగుజాడల్లో న డు స్తానని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెడతాం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 17: గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆర్సిపి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈనెల 25వ తేదీ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆక్షేపణీయమని, ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో గ్యాస్ సబ్సిడీను నేరుగా ఇవ్వకుండా నగదు బదిలీ ద్వారా ఖాతాలో వేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, కాలక్రమేణా నగదు బదిలీకి మంగళం పాడి ప్రజల జేబుకు చిల్లు పెట్టిందని ఆర్ సి పి రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నగదు బదిలీ విధానాన్ని ఉ పసంహరించుకోవడమే కాక, కేరళ రాష్ట్రం మాదిరి 14 రకాల నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేస్తున్న రెడ్ వాలంటీర్లు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 17:గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో ఆదివారం రెడ్ వాలంటీర్లు శ్రమదానం చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి లంబాడి వాగు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను తొలగించారు. మురుగు నీరు పోయేందుకు వీలుగా మార్గం ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం ఏరి పారవేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుందరయ్య రెడ్ వాలంటీర్ల కమిటీ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యల పరిష్కారానికి రెడ్ వాలంటీర్లు శ్రమదానం ద్వారా పరిష్కారం చూపుతున్నారని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా గన్నవరం, బుద్ధవరం, కొత్తగూడెం, చిక్కవరం పంచాయతీలలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానికులు కూడా పాల్గొని శ్రమ దానం చేయడం విశేషమని తెలిపారు. ముస్తాబాద్ గ్రామంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు కళ్ళ వెంకటేశ్వరరావు, కళ్ళం రాంబాబు, సీతారామరాజు, కళ్ళం కోటయ్య, క్రైలే ఏసుదాసు, సొర గాని సాంబశివరావు పాల్గొన్నారు.

## అనుసరణీయం క్రీస్తు మార్గం



నరసాపురం, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 3 వ వార్డు కృపానివాస్ ప్రార్థనా మందిరంలో క్రీస్తు పునరుద్ధరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా సీనియర్ నేత కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపములు చేసిన వారిని కూడా యేసుక్రీస్తు క్షమించి అక్కున చేర్చుకుని వారి పాపములను శుద్ధి చేశారని క్రీస్తు మార్గం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు కొప్పాడ రవీంద్రనాథ్, రాయుడు శ్రీరాములు, కోరాడ పాపారావు, పొన్నమండ మురళి, ఏనుగుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా సోదరుల్లా ఉండటం చీరాల ప్రజల ప్రత్యేకత: మాజీ ఎమ్మెల్యే ఆమంచి



వేటపాలెం, ఏప్రియల్ 17, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ ప్రజలు, కులమతాలకతీతంగా, ఐకమత్యంతో, సోదరభావంతో కలిసి ఉంటా రని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేట లోని, ఏఎంసీ డైరెక్టర్ షేక్ సత్తార్ ఇంటివద్ద, జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమములో, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చీరాలలో హిందువులు, ముస్లింలు,క్రైస్తవులు, అన్ని మతాల వారు, తమ తమ పండుగలను, కుటుంబ సభ్యుల వలే పరస్పర సహకారం అందించుకుంటూ, నిర్వహించుకోవడం ఆనందకరమైన విషయ మని, అదే చీరాల ప్రజల ప్రత్యేకత అని ప్రశంసించారు. ఈకార్యక్రమములో ఆమంచితోపాటు సయ్యద్ షమీమ్, యూత్ బాబు, అనీఫ్, జిలాని, షేక్ రెహమాన్, షిరాజ్, షరీఫ్ , షబ్బీర్, జీడి. వాసు పాల్గొన్నారు.

## లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో క్రీస్తు పునరుద్దరణ దిన వేడుకలు



వినుకొండ ఏప్రిల్ 17(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ శివారులో గల వితంరాజుపల్లి గ్రామంలో లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు పునరుద్దరణ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాస్టర్ రవికిరణ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు మరణాన్ని జయించిన మృత్యుం జయుడు అని, ఆయన మనకోసం ఈ లోకానికి వచ్చి శ్రమ పడి సిలువ వేయబడి మరణించడని, మరణాన్ని గెలిచి తిరిగి లేచాడని, ఈస్టర్ పండుగ గురించిన ముఖ్య ఉద్దేశాలు కొన్ని చెప్పారు. అనంతరం బాప్తిస్మము ద్వారా 8 మంది సంగస్థులు రక్షింపబడ్డారని తెలియచేసారు. ఈ వేడుకలలో గ్రామ సర్పంచ్ పెనుమాల సుమలత మల్లయ్య, డెలిగేటు పి జె దాసు, అడిషనల్ డెలిగేటు గురవయ్య, సంఘ పెద్దలు, పి సి సి మెంబర్లు, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు, యవ్వనస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎన్ కళాశాల పాలకవర్గ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొవ్వలి



నరసాపురం, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని వైఎన్ కళాశాల పాలకవర్గ ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు ఆయన ప్యానల్ సభ్యులతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక 7వ వార్డులోని తెదేపా సీనియర్ నేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడు నివాసంలో అల్పాహార%శీ% చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు, తెదేపా నియోజకవర్గ ఇంచార్జి పొత్తూరి రామాంజనేయరాజు పాల్గొన్నారు. డాక్టర్ చినమిల్లితో పాటు చినమిల్లి ప్యానల్ అభ్యర్థులు పొన్నపల్లి శ్రీరామారావు, పొలిశెట్టి రఘురామ్, అందే రామసతీష్, కానూరి స్వామినాయుడు, కోటిపల్లి వీర వెంకటేశ్వరరావు, కోసూరి సూర్యప్రకాశ వర్మ, గన్నాబత్తుల వెంకట శ్రీనివాసరావు, గుడివాడ సాయిరాధాకృష్ణ, చక్రవాధానుల రెడ్డప్ప ధవెజి, చేగొండి సత్యనారాయణ మూర్తి, బళ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఈఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ ను కలిసిన చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ గా నియమితులైన నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు ఆదివారం భీమవరం పట్టణంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా మండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రభుత్వ చీఫ్ విప్ గా నియమితులైన ముదునూరి ప్రసాదరాజుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ముదునూరి వెంట జడ్పీ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ కవురు శ్రీనివాస్ ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సభ



వినుకొండ ఏప్రిల్ 17(ప్రజాపాలన ప్రతినిధి): పెదకంచెర్ల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వీడ్కోలు సభ జరిగినది. ఈ కార్యక్రమం లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు జామెంట్రీ బాక్స్ లు అందచేశారు. దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె. గౌస్ ఫర్దీన్ ,సభకు అధ్యక్షత వహించగా స్థానిక ఎంపీటీసీ మొన్న%శీ%. సుశీల కొండలు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఎం. సీతారామయ్య ,ప్రస్తుత విద్యా కమిటీ చైర్మన్ టి. రామాంజనేయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం. హనుమంతరావు, హాజరైనారు సుశీల కొండలు, మంగమూరి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంతో జీవిత పరమార్థం తెలుస్తుంది: ఊటుకూరి వెంకట్రావు



– వాసవీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గీతార్థం పై ప్రసంగం

చీరాల, ఏప్రియల్ 17, ప్రజాపాలన : భగవద్గీత పఠనంతో, జీవిత పరమార్థం జీవన విధానం తెలుస్తాయని, వాసవీ(రేణుకా దేవి)స్కూల్ అధినేత, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు ఊటుకూరి వెంకట్రావు అన్నారు. చీరాల వాసవీ రిటైర్డ్ మరియు సర్వీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం, ఆదివారం అవోపా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో గీతార్థం పై ఊటుకూరి వెంకట్రావు ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ...భగవద్గీత చదవడం వలన, మానవుడు ఏవిధంగా జీవించాలో తెలుస్తుందని, భగవద్గీత వలన మానసిక స్థిరత్వం, ఇంద్రియ నిగ్రహం కలుగుతుందని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు వెంకటరావుని సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గ్రంధి కుమారస్వామి, కార్యదర్శి పోలిశెట్టి శ్యామ్ సుందరరావు, కోడూరి ఏకాంబరేశ్వరబాబు, వంకా ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిష్కల్మషంగా ఉంటే క్లైయింటుకు మన పట్ల సదాభిప్రాయం కలుగుతుంది: న్యాయవాది పి. వి. రమణారెడ్డి



వినుకొండ ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :వృత్తి పట్ల నిజాయితీ, అంకిత భావం కలిగివున్నట్లయితే వృత్తి లో రాణించగలుగుతారని స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన న్యాయవాది పి. వి. రమణారెడ్డి న్యాయవాద కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో నిష్కల్మషంగా ఉంటే క్లైయింటుకు మన పట్ల సదాభిప్రాయం కలుగుతుందాన్నారు. ఎవరైతే క్లైయింట్ ఎప్పుడూ అందుబాటులో వుంటారో వారు వృత్తిలో ఖచ్చితంగా రాణి స్తారని అన్నారు. సమాజంలో న్యాయవాది కీలమైన వ్యక్తి, తన వృత్తిలో గౌరవం కాపాడుకోగలిగిన న్యాయవాది సమాజంలో పొందగలుగుతాడన్నారు. వృత్తి లోకి క్రొత్తగా వస్తున్న న్యాయవాదులు మెళకువలు తెలుసుకుని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు సామ్రాజ్యం, న్యాయవాదులు జి. పున్నారెడ్డి,వెంకిరెడ్డి, సీ కె రెడ్డి, రామకోటేశ్వరరావు, సైదారావు, సుందర్ రెడ్డి, జ్ఞానేశ్వరావు, మహేష్ రెడ్డి, గౌసేమొహిద్దీన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైభవంగా ఈస్టర్ పర్వదినం

పిట్టలవానిపాలెం – ప్రజాపాలన : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సర్వమానవాళి పాప రక్షణకు శిలువ మరణం పొందిన క్రీస్తు తిరిగి మూడవ రోజు సజీవుడుగా లేచిన సందర్భంగా ఈస్టర్ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని క్రైస్తవ సోదరులు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా సమాధులను విద్యుత్ దీపాలు, కొవ్వొత్తులు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేకువజామునే క్రైస్తవ సోదరులు సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## సాయం చేయడం అలవాటుగా మారాలి: గన్నవరం సిఐ కె.శివాజీ:



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్17:పేదలకు సాయం చేయాలనే గుణం ప్రతి ఒక్కరిలోనూ ఉంటే ఈ సమాజంలో కొంతైనా మార్పు వస్తుందని గన్నవరం సర్కిల్ ఇన్ స్పెక్టర్ కొమాకుల శివాజీ అన్నారు. ఆదివారం గన్నవరం మండలం ముస్తాబాద ఇండియన్ గాస్పెల్ ఫెలోషిప్ చర్చి నందు చోడవరపువెంకటేశ్వరరావు తల్లిదండ్రులు ఆమోసు, కౌశల్య జ్ఞాపకార్థం సిఐ చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాజీ మా ట్లాడుతూ మనం ఎంత సంపాదించామనే కంటే ఎందరికి సాయం చేశామనేది ము ఖ్యమని గుర్తించాలన్నారు. తన కున్న దాంట్లో కొంత సమాజ సేవకు వ్యయం చేసిన వారి జీవితంధన్యమవుతోందని మదర్ థెరిస్సా చెప్పిన మాటను గుర్తు చేశారు. తన తో ఒక మంచి పని చేయించినందుకు వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ వెస్లీ, పెద్దలు పాల ప్రభుదాస్, దాత చోడవరపు వెంకటేశ్వరరా వు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారత్, అమెరికా మధ్య ఉక్రెయిన్ చిచ్చు

ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో ఇటీవల అమెరికా, దాని మిత్ర దేశాల విదేశాంగ మంత్రులు ఒకరి తరువాత ఒకరు భారత్‌లో పర్యటించారు. రష్యా చర్యను ఖండించాలని భారత్‌పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ తటస్థ వైఖరితో ఉండటం వాటికి ఇబ్బందిగా మారింది. సార్వభౌమ దేశంపై ఆక్రమణకు పాల్పడిన రష్యాపై అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియాతో పాటు జర్మనీ, బ్రిటన్ సహా పలు పశ్చిమ యూరప్ దేశాలు కఠిన ఆంక్షలు విధించాయి. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా అమెరికా ఈ సంక్షోభాన్ని ప్రపంచానికి చూపించాలని ప్రయత్నిస్తోంది. కనుక అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ తమ వెంట నడవకపోతే ఆమెరికా అంటున్న ప్రజాస్వామ్య పోరాటానికి అర్థం ఉండదు. అందుకే అన్ని దేశాలు భారత్ వెంటపడుతున్నాయి. అయితే.. ఈ విషయంలో భారత్ స్పష్టమైన వైఖరితో ఉంది. అయినప్పటికీ చాలా పెద్ద ఎత్తున ఒత్తిడి తెస్తున్నాయిరష్యాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాలన్నింటిలో భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉంది. తటస్థ వైకరి అవలంభించింది. ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దని అమెరికా అంటోంది. కానీ, యూరప్‌లోని మిత్రదేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా ఆపలేకపోయిన అమెరికా.. భారత్‌కు వద్దు అని ఎలా చెబుతుంది అనేది ప్రశ్న. తన చమురు అవసరాల కోసం రష్యా నుంచి చవకగా లభించే అవకాశాన్ని భారత్ ఎలా వదులుకుంటుంది? అందుకే అమెరికా ఏమనుకున్నా రష్యా నుంచి అయిల్ కొనుగోలు చేస్తోంది. అది మాత్రమే కాదు రష్యా నుంచి ఎస్ -400 క్షపణి వ్యవస్థ నుంచి కూడా వెనక్కి వెళ్లలేదు. అలాగే, రూపాయి-రూబుల్ మారకంలో వాణిజ్యం జరపటం వైపు భారత్ అడుగులు వేస్తోంది. వీటన్నింటి దృష్ట్యా భారత్-అమెరికా మధ్య పూడ్చలేనంత అగాథం ఏర్పడిందనే వాదన వినిపిస్తోంది. ఉక్రెయిన్ విషయంలో అమెరికా మాట వినకపోవటం నేరమా? ఆ మాటకొస్తే నాటో సభ్య దేశాలు కూడా అనేక సందర్భాలలో అమెరికా నిర్ణయాలపై వ్యతిరేక వైకరి తీసుకున్నాయి. ఉదాహరణకు ఉక్రెయిన్ నాటో సభ్యత్వంపై చాలా ఏళ్లుగా జర్మనీ, ఫ్రాన్స్ వీటో చేస్తూ వచ్చాయి. అలాగే అమెరికాకు ఇష్టం లేకపోయినా చమురు సరఫరా కోసం రష్యా నుంచి నార్త్‌స్టీమ్ 2 పైప్ లైన్‌ను జర్మనీ నిర్మిస్తోంది. అమెరికాతో సన్నిహితంగా ఉండే ఇజ్రాయెల్, టర్కీ, యూఏఈ రష్యాపై ఆంక్షలకు



ఇష్టపడలేదు. అమెరికా మరో సన్నిహిత దేశం సౌదీఅరేబియాకు చైనాతో వ్యాపార బంధం బలపడుతోంది. చైనా అధినేత షీ జిన్‌పింగ్ వే నెలలో సౌదీ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సౌదీ అరేబియా నుంచి ఆయిల్ దిగుమతి చెల్లింపులను డాలర్లకు బదులు చైనా కరెన్సీ యువాన్‌లలో ఉండేలా ఒప్పందం ఫైనల్ అవుతుందని బావిస్తున్నారు. సౌదీ అరేబియా తన చమురు ఎగుమతులలో నాలుగింట ఒక వంతు చైనాకు విక్రయిస్తుంది. కనుక భారత్ మాత్రమే ఏదో తప్పు చేసినట్టు అమెరికా ఓవరాక్షన్ చేయటం ప్రపంచం గమనిస్తోంది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన ఈ మూడు దశాబ్దాలలో భారత్-అమెరికా మధ్య బంధం ఎంతో బలపడింది. భారత్ నాటో సభ్య దేశం కాకపోయినా ఆ స్థాయిలో భారత్‌ను అమెరికా తన మిలటరీ భాగస్వామిగా చేసుకుంది. ఇరు దేశాల మధ్య ఇప్పటికే సైనిక లాజిస్టిక్స్ మార్పిడి, సురక్షిత సమాచార మార్పిడి కోసం అనేక ఒప్పందాలు కుదిరాయి. వాటిలో జనరల్ సెక్యూరిటీ ఆఫ్ మిలిటరీ ఇన్ఫర్మేషన్ అగ్రిమెంట్ (2002), లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ (2016), కమ్యూనికేషన్స్ కంపాటబిలిటీ అండ్ సెక్యూరిటీ అగ్రిమెంట్ (2018), బేసిక్ ఎక్స్‌చేంజ్ అండ్ కో-ఆపరేషన్ అగ్రిమెంట్-బెకా (2020) ఒప్పందం కుదిరాయి. తాజాగా అమెరికా, భారత్ 2+2 భేటీ సందర్భంగా కీలక రక్షణ ఒప్పందాలు జరిగాయి. దీని ప్రకారం అమెరికా యుద్ధ నౌకల నిర్వహణతోపాటు మరమ్మతులు చేసేందుకు భారత షిప్‌యార్డ్‌లను వినియోగించు కోనున్నారు. ఒకప్పుడు ఇరాక్ యుద్ధ సమయంలో అమెరికా విమానాలు ఇంధనం నింపుకునే విషయం మీదనే మన దేశంలో పెద్ద చర్చ జరిగింది. కానీ ఈ ఒప్పందంతో యుద్ధంలో దెబ్బతిన్న అమెరికా నౌకలు మన ఓడ రేవులలో మరమ్మతులు చేసుకునే వీలు కలుగుతుంది. సాధారణంగా నాటో సభ్య దేశాలు మాత్రమే అమెరికా యుద్ధ నౌకలకు ఇలాంటి అవకాశం ఇస్తాయి. ఎందుకంటే అవి సాధారణ నౌకలు కాదు.. యుద్ధ నౌకలు వేరు. యుద్ధ నౌకల మరమ్మత్తులకు అవకాశం ఇస్తే యుద్ధంలో పాల్గొన్నట్టే అవుతుంది. ఈవిధంగా అమెరికా భారత్ మధ్య బలమైన మిలటరీ భాగస్వామిగా మారింది. ఇప్పుడు విషయం ఏమిటంటే ఉక్రెయిన్ విషయంలో భారత్ వైకరిని అమెరికా తప్పుపట్టడం వల్ల ఎలాంటి పరిణామాలు జరుగతాయి. మరింత ఒత్తిడి తెచ్చి బహుశా అంతిమంగా రష్యా నుంచి భారత్ ఆయుధాలు కొనకుండా అమెరికా నుంచి కొనేలా చేయవచ్చు. నిజానికి, రష్యా పట్ల భారత్ వైకరి మారుతుందని నమ్మకం అమెరికాకు లేదు. ఐనా ఎందుకు ఈ స్థాయిలో ఎందుకుఎ ఒత్తిడి తెస్తున్నది అంటే ఆంక్షల బూచీ చూపి భారత్‌కు రష్యా ఆయుధ విక్రయాలను దూరం చేయటమే. ఇటీవలి 2+2 భేటీలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకన్ మాటలే దీనిని స్పష్టం చేస్తున్నాయి. రష్యా నుంచి ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ కొనుగోలు చేస్తున్నందుకు 'కాట్సా చట్టం' ప్రకారం భారత్‌పై ఆంక్షలు విధించే విషయమై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన ఎందుకు అన్నాడో అర్థం చేసుకోలేమా? భారత్ మధ్య మైత్రి గతం అనే భావనలో అమెరికా ఉంది. తానే ఇప్పుడు భారత్‌కు మెరుగైన భాగస్వామిగా బావిస్తోంది. గత పదేళ్లుగా భారత్‌తో రక్షణ సంబంధాల్ని మరింతగా పెంచుకుంటోంది. ముఖ్యంగా ఇండో-పసిఫిక్ రీజియన్‌లో ఇరు దేశాల నేవీకి సంబంధించి సహకారం మెరుగవుతోంది. అమెరికా, భారత్ ఉమ్మడి శతృవు చైనాను ఈ ప్రాంతంలో కట్టడిచేసేందుకు ఏర్పడిన క్వాడ్ కూటమిలో అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో పాటు భారత్ కూడా భాగస్వామి. కనుక గత ఇరవై ఏళ్లలో రక్షణ పరంగా అమెరికాతో కలిసి భారత్ ఇప్పటికే చాలా దూరం ప్రయాణించింది. వాస్తవానికి అమెరికాకు ప్రధాన శత్రువు రష్యా కాదు.. చైనా. ఇప్పుడు ఉక్రెయిన్ యుద్ధం వల్ల రష్యాను ప్రధాన శత్రువుగా అమెరికా ముందుకు వచ్చింది. కానీ దాని అసలు టార్గెట్ చైనా. అంతిమంగా ఇప్పుడు ప్రపంచ మార్కెట్‌లో పోటీ అమెరికా, చైనా మధ్యనే నెలకొని ఉంది. ఈ రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు. ఆర్థిక, సాంకేతిక, సైనిక పరంగా కూడా అమెరికాకు సరి జోడు చైనా మాత్రము. కనుక చైనాకు వ్యతిరేక అమెరికా నిర్మించే ఒక విస్తృత భాగస్వామ్య కూటమిలో భారత్ కీలక దేశంగా మారటం అనివార్యం. కనుక ఉక్రెయిన్ విషయంలో భారత్ వైఖరి అమెరికాకు నచ్చకపోయినా బంధం తెంచుకునే పరిస్థితి లేదు. కనుక ఆమెరికా, భారత్ మైత్రి ముగిసినట్టే అనే అభిప్రాయానికి రావటం సరికాదు.

## తమిళనాడులో గవర్నర్ జగడం

చెన్నై, ఏప్రిల్ 16, :రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఘర్షణ ఆ వ్యవస్థలు మరింత మెరుగ్గా పటిష్టంగా పని చేయడానికి దోహదపడాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతుంది. కానీ ఆ ఘర్షణ రాజకీయ ప్రయోజనాల కోసం అయితే మాత్రం ఆ వ్యవస్థలు భ్రష్టు పట్టడం తప్ప మరో ప్రయోజనం సిద్ధించదు. తాజాగా తమిళనాడు సర్కార్, ఆ రాష్ట్ర గవర్నర్ల మధ్య రాజుకున్న వివాదం, అలాగే కేసీఆర్ సర్కార్, ఆ రాష్ట్ర గవర్నర్ తమిళిసై మధ్య పెరిగిన దూరం రెండో కోవకే చెందుతాయి. అలాగే పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ ప్రభుత్వం - ఆ రాష్ట్ర రాజ్ భవన్ మధ్య కూడా అగాధమే నెల కొని ఉంది. అసలు రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్ ల మధ్య ఘర్షణ పూరిత వైఖరి ఎందుకు నెలకొంటున్నది? ఇందుకు కారణాలేమిటి? అన్న ప్రశ్నలకు మాత్రం సమాధానం ఒక్కటే. ఘర్షణ పూరిత వాతావరణం ఏర్పడటానికి బయటకు కనిపించే కారణాలేమైనా కావచ్చు.. అసలు కారణం మాత్రం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాల మధ్య ఉన్న వైరుధ్యాలే. రాజకీయ విభేదాలే. ఇందుకు సందేహం ఎంత మాత్రమూ లేదు. ఎందుకంటే కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే ఆ రాష్ట్రాలు, రాజ్ భవన్ మధ్య సంబంధాలు స్మూత్ గానే ఉంటున్నాయి. కానీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేసే పార్టీ అధికారంలో ఉన్నరాష్ట్రాలలో మాత్రం ఆయా ప్రభుత్వాలకు రాజ్ భవన్ తో పొసగని పరిస్థితులు నెలకొంటున్నాయి. తెలంగాణ విషయం తీసుకుంటే రాజ్ భవన్, తెరాస సర్కార్ విభేదాలు హస్తిన చేరాయి. స్వయంగా గవర్నర్ తమిళసై తెరాస సర్కార్ తీరుపై కేంద్రానికి నివేదిక ఇచ్చారు. అంతటితో ఆగకుండా.. విలేకరుల సమావేశంపెట్టి మరీ తనను కేసీఆర్ సర్కార్ అవమానిస్తున్నదంటూ.. విమర్శలు గుప్పించారు. అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదంటూ ఆరోపణలు గుప్పించారు. అసలు రాజ్ భవన్ కూ, సర్కార్ కు మధ్య అగాధం ఏర్పడటానికి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి ప్రభుత్వం సిఫారసు చేసిన వ్యక్తిని గవర్నర్ ఆమోదించకుండా వెనక్కు పంపడమేనన్నది బయటకు చెబుతున్న కారణం. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం రాజ్ భవన్ బీజేపీ కార్యాలయంలా పని చేస్తున్నదంటూ విమర్శలు గుప్పిస్తున్నది. ఇక తమిళనాడు విషయానికి వస్తే నీట్ మినహాయింపునకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును గవర్నర్ తిప్పిపంపారు. వైద్య విద్యలో ప్రవేశానికి నిర్వహించే నీట్ ను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది. నీట్ వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని, ప్రైవేటు ట్యూషన్లు, కోచింగ్ లు తీసుకోగలిగిన సంపన్న కుటుంబాల విద్యార్థులకు మాత్రమే ప్రయోజనం చేకూరుతోందన్నది తమిళనాడు సర్కార్ వాదన, నీట్ లో ఫైయిలై తమిళనాట పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా తమిళనాడు సర్కార్ ప్రస్తావించింది. అయితే నీటి మినహాయింపు బిల్లును గవర్నర్ తిప్పి పంపడంతో తమిళనాడు ప్రభుత్వం గత సెప్టెంబర్ నెలలో మరో బిల్లు రూపొందించింది. అసెంబ్లీలో దానిని ఆమోదించి గవర్నర్ కు పంపింది. గవర్నర్ ప్రభుత్వం పంపిని బిల్లును రాష్ట్రపతికి పంపాల్సి ఉంటుంది. ఏమైనా అభ్యంతరాలు ఉంటేసమీక్ష కోసం తిప్పి పంపించాలి. కానీ తమిళనాడు గవర్నర్ ఆ రెండూ చేయలేదు. బిల్లును తన వద్దే ఉంచుకుని నిర్ణయం వెలువరించకుండా జాప్యం చేస్తూ వచ్చారు. ప్రభుత్వం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయడంతో అనివార్యంగా బిల్లును అసెంబ్లీకి పంపారు. గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఎంకే ఎంపీలు పార్లమెంటులో చర్చకు కూడా పట్టుబట్టారు. ఈ విషయంపై వివాదం అలాగే ఉన్న సమయంలో తమిళనాడు గవర్నర్ బిల్లుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ఇటు తెలంగాణ సర్కార్, అటు తమిళనాడు సర్కార్ కూడా రాజ్ భవన్ (గవర్నర్) కేంద్ర ప్రభుత్వఆదేశాలకు పని చేస్తున్నాయని విమర్శిస్తున్నాయి. గవర్నర్ లు రాష్ట్రంలో కేంద్రం ఏజెంట్లుగా పని చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. మొత్తం మీద కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ బీజేపీయేతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తమ రాజకీయ ప్రయోజనాల పరిరక్షణకు దోహదపడేందుకు వీలుగా గవర్నర్ వ్యవస్థను వడుకుంటోందన్న ఆరోపణలు ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచీ వినవస్తున్నయి. గవర్నర్ వ్యవస్థపై రాష్ట్రల వ్యతిరేకత ఈ రెండు రాష్ట్రాలతోనే మొదలు కాలేదు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా తమ రాష్ట్ర గవర్నర్ మోడీ సర్కార్ ఏజెంట్ అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో దివంగత ఎన్టీఆర్ కూడా గవర్నర్ వ్యవస్థ అనవసరం అంటూ నినదించిన సంగతి తెలిసిందే. నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా అప్పట్లో ఆయన గవర్నర్ల వ్యవస్థ రద్దు చేయాలంటూ జాతీయ స్థాయిలో చర్చకు తెరలేపారు. మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వైరుధ్యాలు ఉంటే ఆయా రాష్ట్రాలలో గవర్నర్ల తీరు వివాదాస్పదంగా మారుతున్నది. ఈ పరిస్థితి తలెత్తకుండా రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తులను గవర్నర్ లుగా నియమించే సంప్రదాయానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉంది.

## భారత్ లో ఫోర్త్ వేవ్ ప్రకంపనలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, :కరోనా వైరస్ అదుపులోకి వచ్చిందని ఊపిరి పీల్చుకుంటున్న వేళ.. మళ్ళీ దేశంలోనే అనేక రాష్ట్రాల్లో కోవిడ్ కొత్త కేసులు నమోదవుతూ ఆందోళలన రేకెత్తిస్తున్నాయి. ముంబై, ఘజియాబాద్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కరోనా మహమ్మారిమళ్ళీ తన ప్రతాపం చూపిస్తోంది. ఉత్తరాదిన మళ్లీ వేగంగా వ్యాప్తిస్తుంది. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులే టార్గెట్‌గా మహమ్మారి చాపకింద నీరులా వ్యాపిస్తుంది. దీంతో పలు చోట్ల మళ్లీ ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఢిల్లీలో ఒక్కరోజులోనే 50 శాతం కేసులు అధికంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తుంది. కొద్ది రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోకరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఏ ఒక్కరికీ కరోనా సోకినా పాఠశాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించింది. విద్యార్థులు, సిబ్బంది మాస్కులు, భౌతిక దూరం పాటించాలని స్పష్టం చేసింది. ఢిల్లీలో గురువారం 325 మందికి కరోనా సోకింది. సోమవారం నాటి కేసులతో పోలిస్తే 237% పెరుగుదల కనిపించింది. ఒక్క వారంలో పాజిటివిటీ రేటు 0.5% నుంచి 2.39%కి పెరిగడం ఆందోళన కలిగిస్తోంది. వసంత్‌కుంజ్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 8 మంది పిల్లలు, ఇద్దరు సిబ్బందికి పాజిటివ్‌గా తేలినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడా స్కూల్ లో కూడా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అక్కడ 23 మంది విద్యార్థులకు కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో స్కూల్ ను మూసివేశారు. ఘజియాబాద్‌లోని స్కూల్ లో కూడా ఇద్దరు విద్యార్థులకు వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో స్కూల్ కు 3 రోజుల సెలవులు ప్రకటించారు. భారత్‌లో కొత్త వేరియంట్ ఎంట్రీ కలకలం రేపుతోంది. కరోనా ముప్పు తగ్గలేదు..జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు అధికారులు. మరోవైపు కరోనా ముప్పు తగ్గలేదని.. జాగ్రత్తగా ఉండాల్సిందేనని చిఊూ పదే పదే హెచ్చరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ లోనూ కరోనా కొత్త వేరియంట్ ఎంట్రీ అయ్యిందన్న విషయం తీవ్ర కలకలం రేపుతోంది. ఒమిక్రాన్‌కి సంబంధించిన మ్యూటెంట్ కేసులు ముంబైలో నమోదవ్వడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇక ప్రధాని నరేంద్రమోదీ సైతం కోవిడ్ ముప్పు ముగిసిపోయిందని అనుకోవడానికి వీల్లేదని, జాగ్రత్తగా ఉండాలని ఈ మధ్యే హెచ్చరించారు. అంతుకు ముందు రోజు ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఓ సంఘటన మళ్లీ ఉలిక్కి పడేలా చేసింది. నోయిడాతో పాటు, గజియాబాద్‌లోని పాఠశాలల్లో పలువురు విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఒక్కసారిగా అలర్ట్ అయిన అధికారులు వెంటనే మూడు పాఠశాలను మూసివేశారు. గజియాబాద్‌లోని రెండు ప్రైవేటు స్కూల్స్‌తో పాటు, నోయిడాలోని మరో పాఠశాలలో మొత్తం 16 కరోనా కేసులు నమోదయ్యాయి. అయితే వీరికి సోకిన వైరస్ ఎక్స్‌ఈ వేరియంట్ అన్న దానిపై మాత్రం ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు. వీలైనంత ఎక్కువగా పరీక్షలు చేస్తున్నామని కరోనా వ్యాప్తికి అడ్డుకట్ట వేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు అధికారులు. నోయిడా పాఠశాల మళ్లీ ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించింది. పాఠశాలల్లో పూర్తిగా శానిటైజేషన్ చేసిన తర్వాత పరిస్థితుల అనుగుణంగా ఏప్రిల్ 18 నుంచి తిరిగి పాఠశాలలను ప్రారంభించనున్నారు. దేశంలో మళ్లీ కేసులు పెరిగితే ఫోర్త్ వేవ్ ఖాయమంటున్నారు వైద్య నిపుణులు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కరోనా రూల్స్ పాటించాలని హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, శానిటైజర్లను ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న కరోనా కాటు వేయడం కాయమంటున్నారు.

## సన్‌రైజర్స్ ధమాకా.. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ విజయం




ముంబై: సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపుతోంది. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్లతో విజయం సాధించి వరుసగా నాలుగో విజయాన్ని కైవసం చేసుకుంది. పంజాబ్ నిర్దేశించిన 152 పరుగుల విజయ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. 14 పరుగుల వద్ద కెప్టెన్ కేన్ విలియమ్సన్ (3) అవుటయ్యాడు. అయితే, అభిషేక్ శర్మ (31), రాహుల్ త్రిపాఠి (34), మార్కరమ్ (41), నికోలస్ పూరన్ (35) రాణించడంతో హైదరాబాద్ అలవోక విజయాన్ని అందుకుంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 151 పరుగులకు ఆలౌట్ అయింది. హైదరాబాద్ బౌలర్ల నిప్పులు చెరిగే బంతులకు పంజాబ్ బ్యాటర్లు తలవంచారు. వరుస పెట్టి వికెట్లు సమర్పించుకున్నారు. ముఖ్యంగా ఉమ్రాన్ మాలిక్ 4, భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లు తీసి పంజాబ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. అయితే, ఒక్క లివింగ్‌స్టోన్ మాత్రం క్రీజులో కుదురుకుని బ్యాట్ ఝుళిపించాడు. 33 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 60 పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ ఆ మాత్రం పరుగులైనా చేయగలిగింది. తాజా గెలుపుతో హైదరాబాద్ నాలుగో స్థానానికి చేరుకోగా, పంజాబ్ ఏడో స్థానానికి దిగజారింది.

## శ్రీ రామ సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం....



గోకవరం ప్రజా పాలన విలేఖరి. ఏప్రిల్ 17 : గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో గల శ్రీ రామ సత్య చారిటబుల్ ట్రస్ట్ మరియు కొత్తపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లి రైటర్ ఇంటి ఆవరణలో ఉన్న శ్రీ రామ సత్య క్లినిక్ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కొత్తపల్లి గ్రామంలో గల శ్రీ మెడికల్స్ అధినేత వి.ఎస్.కె. చక్రవర్తి కుమారుడు శ్రీరామ సత్య క్లినిక్ వైద్యులు డాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య ఎంబిబిఎస్, అడ్వాన్స్డ్ కార్డియాలజీ, డాక్టర్ వి. సిరి చందన స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు, డాక్టర్ వి. సాహితీ సౌందర్య దంతవైద్య నిపుణులు వైద్య సేవలు అందించారు. గోకవరం మండలం లో గల పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో సుమారు 500 మంది రోగులు ఈ వైద్య శిబిరానికి విచ్చేసి వైద్యుల వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు కృష్ణ చైతన్య మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండాలన్న సదుద్దేశ్యంతోనే నేడు ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా మంది రోగులు ఆసుపత్రికి విచ్చేసి వైద్య పరీక్షల అనంతరం డబ్బులు లేక మందులు వాడటానికి ఇబ్బంది పడుతున్న ఎంతో మంది రోగులను చూసి, అటువంటి నిరుపేదలకు సేవ చేయాలనే దృక్పథంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కన్సల్టేషన్ మరియు రక్త పరీక్షలు, మందులు రోగులకు ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. మా క్లినిక్ నందు అత్యాధునిక పరికరాలతో లేబరేటరీ, ఫార్మసీ మరియు ప్రతి నెల స్త్రీ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వి. సిరి చందన అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో క్లినిక్ మరింత అధునాతన టెక్నాలజీతో అభివృద్ధి చేసి రోగులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. అత్యవసర కేసులు అన్ని వేళల చూడబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎస్.కె. చక్రవర్తి, సెక్రటరీ కందుల సత్యనారాయణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## పవర్ హాలిడే అమలు.. రోజంతా పనిచేసే పరిశ్రమలకు రిలీఫ్

(మిగతా 2లో..)

ఈ నిబంధనలను పరిశ్రమలు ఖచ్చితంగా పాటించేలా చేసేందుకు డిస్కంలు చేపట్టిన చర్యలకు ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపింది. ఇకపై పరిశ్రమలు పవర్ హాలిడే, ఇతర నిబంధనలను అతిక్రమించి విద్యుత్ వినియోగిస్తే వాటిపై డిమాండ్ చార్జీలు విధిస్తారు. అవి ప్రస్తుత ధరలకు రెండు రెట్లు– ఎక్కువగా ఉంటాయి. పవర్ హాలిడే రోజు విద్యుత్ వాడితే ఒకటిన్నర రెట్లు– ఎనర్జీ చార్జీలు చెల్లించాల్సి ఉంటు–ంది. ఈ చర్యలవల్ల పరిశ్రమలు నిబంధనల మేరకే విద్యుత్ వినియోగిస్తాయి. దీనివల్ల సగటు–న రోజుకు పరిశ్రమల నుంచి ఆదా అవుతున్న 20 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గృహ, వ్యవసాయ అవసరాలకు మళ్లించేందుకు అవకాశం ఏర్పడుతుంది. జాతీయ, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా దేశవ్యాప్తంగా ఏర్పడ్డ విద్యుత్ కొరత ప్రభావం రాష్ట్రంపైనా పడిన విషయం తెలిసిందే. రోజుకు సగటున 230 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంటే ఇందులో కనీసం 40 మిలియన్ యూనిట్లు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. కానీ, అక్కడ తీవ్రపోటీతో విద్యుత్ దొరకడంలేదు. ఈ నేపథ్యంలో.. గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు నివారించడానికి పరిశ్రమలకు వారంలో ఒకరోజు పవర్ హాలిడే ప్రకటించారు. ఇక నిరంతరం విద్యుత్ వాడే పరిశ్రమలు తమ వినియోగంలో 50 శాతం తగ్గించుకుని, మిగతా సగంతో నడుపుకునే అవకాశం కల్పించారు. అంతేకాక.. పగటిపూట నడిచే ఇతర పరిశ్రమలు వారాంతపు సెలవుతో పాటు– ఈనెల 22 వరకూ మరోరోజు విద్యుత్ వినియోగించడం కుదరదు. ఈనెల 8 నుంచి ఈ నిబంధనలు అమలులోకి వచ్చాయి.

**ఈ 22 సంస్థలకు ఊరట**

మినహాయింపు పొందిన పరిశ్రమలు, హెచ్‌టీ– సర్వీసులు ఈ విధంగా ఉన్నాయి. వీటిలో శాసనసభ, లెజిస్లేటివ్ కౌన్సిల్, హైకోర్టు, సెక్రటేరియట్, వార్తాపత్రికల ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా, పోర్టులు, ఏఐఆర్, దూరదర్శన్, విమానాశ్రయాలు, విమానయాన సంబంధిత సేవలు, డెయిరీలు, మిల్క్ చిల్లింగ్ ప్లాంట్లు–, ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్లు–, కోల్డ్ స్టోరేజీలు, ఐస్‌క్రీమ్ తయారీ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ ఆర్ అండ్ డీ యూనిట్లు–, నీటిపారుదల నిర్మాణ ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా, నావల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం చమురు అన్వేషణ సర్వీస్ కనెక్షన్లు, చమురు శుద్ధి కర్మాగారాలు, రైల్వే ట్రాక్షన్, రైల్వే వర్క్‌షాప్‌లు, గూడ్స్ షెడ్‌లు, రైల్వేస్టేషన్లు, ఆసుపత్రులు, పోలీస్‌స్టేషన్‌లు, అగ్నిమాపక స్టేషన్‌లు, రక్షణ సంస్థలు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా పథకాలు, నీటి పనులు, నీటి పంపింగ్ స్టేషన్లు, మురుగునీటి పంపింగ్ స్టేషన్లు, మతపరమైన ప్రదేశాలు, యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మెడికల్ ఆక్సిజన్ తయారీ కర్మాగారాలు ఉన్నాయి.


## సర్టిఫికెట్స్ పోయినవి

**ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామానికి చెందిన మేకల జ్యోతి అనే పేరు గల డిఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్(HI) సెమిస్టర్–1, సె మిస్టర్–2 మార్క్స్ మెమోలు జిరాక్స్ తీసుకొని పెను గంచిప్రోలు గ్రామం నుంచి వస్తుండగా, జారిపోయిన వి ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు 7989731463.**


## నూతన దంపతులను ఆశీర్వదించిన తమ్మినేని, పోతినేని



తల్లాడ, ఏప్రిల్ 17 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహారావు, లీలావతి దంపతుల కూతురు సరిత, తిరుపతిరావు వివాహానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సోమయ్య, సిపిఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజృంభిస్తుంది: మాజీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కవడపు సింహారెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 17 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడుతుందని నాడు కాంగ్రెస్ పార్టీ సేవలందించి పేదలకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి దున్నే వానికి భూమి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి హయాంలో రైతే రాజు ని అనేక పథకాలతో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రం పథకాలతోటి రైతులకు కరెంటు ఉచితంగా బకాయిలను మాఫీ చేయించిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి ఉందని ఆయన తెలియజేశారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం రైతులకు కరెంటు కోత విధిస్తూ ఏడు గంటలు ఇచ్చిన తరుణంలో వ్యవసాయ రంగం నీరు ఆటుందని ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తూ ఓట్లు దండుకునే విధంగా చూస్తుందినీ ? తప్ప ఎక్కడ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సొంత స్వలాభం కోసం కేసీఆర్ ప్రభుత్వం చూస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలను విడదీసి పాలిస్తున్న టిఆర్ఎస్ రాజకీయం దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాను అన్న మాట నీటిమూటలుగా మారింది ఈరోజు దళిత బందు పేరుతోటి ఓట్లు దండుకునే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తోందని వివిధ రకాల పథకాల తోటి మోసపూరిత చేస్తూ కాలం మెల్ల చుస్తున్న టిఆర్ఎస్ నిన్నమొన్నటి రోజుల్లో పంజాబ్ ప్రభుత్వంలో లో ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారు తెలంగాణలో రాష్ట్రంలో కూడా అదే గతి పడుతుందని ప్రజలు చూస్తూ ఊరుకునేది లేదని రేపు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని కవడ సింహారెడ్డి అన్నారు.

## చంద్రబాబును కలిసిన బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల



బోనకల్ ,ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బోనకల్ మండలం తెలుగుదేశం అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆదివారం రోజున హైదరాబాద్లోని ఎన్టీఆర్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మండలాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివృద్దే ధ్యేయంగా కష్టపడి సైనికులు లాగా రానున్న ఎన్నికల్లో విజయం సాధించే విధంగా పార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పనిచేయాలని అన్నారు.

## ఎస్సై కానిస్టేబుళ్లు ప్రవేశ పరీక్షలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ ఉచిత శిక్షణ కోసం ఎస్ ఐ కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్ వెంకట్ రావు రాచకొండ S H E టీం డీసీపీ వెంకటేశ్వర్లు. రాచకొండ సైబర్ క్రైమ్ డి సి పీ ఎస్ హరినాథ్. మరియు



ఇబ్రహీంపట్నం సీఐ సైదులు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డిసిపి సిఐ మాట్లాడుతూ నిరుద్యోగ విద్యార్థులకు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రతి ఒక్కరు తమ తమ కుటుంబాలను పోషించుకునే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ ఉద్యోగం పొంది సమాజ సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ యాదగిరి, కళాశాల అడ్మిస్టేటివ్ ఆఫీసర్ సత్యనారాయణ రావు, మరియు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లిలో భట్టి పాదయాత్రకు ఘనస్వాగతం



మడుపల్లి : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మధిర మండలం మడుపల్లి గ్రామానికి చేరుకున్న సందర్భంగా అన్ని పార్టీల నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గుండెల నిండా ప్రేమ తో ప్రజలు రోడ్లపైకి ఎదురొచ్చి అపూర్వ స్వాగతం పలికారు. మంగళ హారతులు పట్టి మహిళలు వీరతిలకం దిద్దారు. దారి పొడవునా కార్యకర్తలు బంతిపూల వర్షం కురిపిస్తూ తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు అభివాదం చేస్తూ భట్టి విక్రమార్క తన పాదయాత్రను కొనసాగించారు.

## జిల్లాకు ప్రధానమంత్రి ఎక్స లెన్సీ అవార్డు రావడం సంతోషకరం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 16 (ప్రజాపాలన, ప్రతినిధి) : పోషన్ అభియాన్, కేటగిరిలో 2021 సం కి గాను ఆసిఫాబాద్ జిల్లా కు ప్రజా పరిపాలన విభాగానికి ప్రధానమంత్రి ఎక్స లెన్సీ అవార్డు రావడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డుని ప్రధానమంత్రి ద్వారా సివిల్ సర్వీస్ డే అయిన ఈనెల 21వ తేదీన అందుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డు రావడంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) వరుణ్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారని, ఇందుకు ఐసిడిఎస్, డిఆర్డిఎ, ఆరోగ్య శాఖ అధికారులు, ఇబ్బంది ప్రత్యేక సహకారం అందించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని శాఖల అధికారుల సమన్యాయంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు.

## 20న సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 17 ఏప్రిల్ ప్రజాపాలన : ఈ నెల 20న సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగార్థులకు ఉచిత శిక్షణ ఇస్తామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసిన శుభవేళ (20-04-2022) బుధవారం నాడు విద్యా శాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో సబితా ఆనంద్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తారు. అనుభవజ్ఞులైన మంచి ఫ్యాకల్టీ, మెటీరియల్ మరియు మధ్యాహ్న భోజన సౌకర్యంతో సబితా ఆనంద్ పౌండేషన్ అందిస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్**




జన్నారం రూ రల్, ఏప్రిల్ 17, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్ అన్నారు, ఈ సందర్భంగా ముఖ్యాఅతిదిగా అదివారం మాట్లాడుతూ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యువతీ యువకులు నృత్యాలను తిలకించి వారిని అభినందించారు. జీవితంలో ఉన్నతమైన స్థానం సాధించడంలో కళాశాలలో బోధించు విజ్ఞనం ప్రథమ మెట్టు అని ఇక్కడి నుండే ఉజ్వల భవిష్యత్తు ప్రారంభమవుతుందని తెలియజేశారు. కళాశాల జీవితమంటే జీవితంలో మర్చిపోలేని ఒక ఆనందకర ప్రయాణం తెలియజేస్తూ ఎమ్మెల్యే బాల్యంలో గడిపిన తీపి జ్ఞాపకాలను కళాశాల విద్యార్థులతో పంచుకున్నారు. జీవితంలో మంచి ఉన్నతమైన స్థానాల్లో నిలిచి వుండాలంటే కన్న తల్లీ తండ్రూలకు, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో ఏఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపాల్, లేక్చలార్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరగనున్న వంట నూనెల ధరలు

ముంబై, ఏప్రిల్ 17, :కొన్ని వారాలుగా దేశంలో వంట నూనెల ధరలో స్వల్పంగా తగ్గాయి. ఇంతలోనే కొత్త పరిణామాలు చోటు చేసుకున్నాయి. దీని వల్ల మరోసారి వంట నూనెలు, రిఫైన్డ్ నూనెధరలు మరోసారి పెరుగనున్నాయి. ఇప్పటికే ద్రవ్యోల్బణం, పెరిగిన ఇంధన ధరలతో సతమతమవుతున్న సామాన్యులకు ఇది పెద్ద దెబ్బగా చెప్పుకోవాలి. ఇప్పటికే పెట్రోలు–డీజిల్, పాలు, పీఎన్జీ, వంట గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. కరోనా తరువాత దేశంలో వంట నూనెల వినియోగం భారీగా పెరిగింది. ఈ తరుణంలో ధరల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలను మరింతగా తగ్గించాలని యోచిస్తోంది. కేంద్రం పామాయిల్ దిగుమతులపై టాక్స్ తగ్గించినప్పటికీ ధరలు మాత్రం తగ్గటం లేదు. ఇండోనేషియాలో పామాయిల్ సంక్షోభం కారణంగా, భారత్ లో వంట నూనెల ధరలు మరింత పెరగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలోనే అత్యధిక శాతం పామాయిల్ ఉత్పత్తి చేసే ఇండోనేషియాలోనే ఆయిల్ కొరత ఏర్పడింది. క్రూడాయిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి దిగుమతులను తగ్గించడానికి డీజిల్‌లో 30 శాతం పామాయిల్ ను కలపడం తప్పనిసరి చేసింది. దీంతో బయోడీజిల్ అవసరాల కోసం పామాయిల్ ని ఆ దేశం వినియోగిస్తోంది. దీని కారణంగా 17.1 మిలియన్ టన్నుల పామాయిల్ ఉత్పత్తిలో.. 7.5 మిలియన్ టన్నులు బయో డీజిల్‌కు, మిగిలిన 9.6 మిలియన్ టన్నులు గృహ, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. దీంతో ఒక్క సారిగా ఇండోనేషియాలో ఒక్కసారిగా పామాయిల్ ధరలు చుక్కలను తాకాయి. దీని వల్ల అక్కడి ప్రభుత్వం ఎగుమతులపైనా ఆంక్షలు విధించింది. మార్చి 2021లో ఇండోనేషియాలో ఒక లీటరు బ్రాండెడ్ వంట నూనె ధర 14,000 ఇండోనేషియా రూపాయలు ఇది మార్చి 2022లో 22,000 ఇండోనేషియా రూపాయలకు పెరిగింది. దేశంలో ఒక సంవత్సరంలో 57 శాతం వంట నూనె పెరిగింది. ఫిబ్రవరి 1న, ఇండోనేషియా ప్రభుత్వం రిటైల్ ధరలకు గరిష్ట పరిమితిని విధించింది.

# సుక్కు శిష్యుడు నిలబడేనా?



ఇండస్ట్రీలో ఇప్పటికే చాలా మంది దర్శకులున్నారు. స్టార్ డైరెక్టర్స్ నుంచి యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ వరకు తమ సత్తాని చాటుతున్నారు. అయితే ఈ మధ్య ఇండస్ట్రీలో స్టార్ డైరెక్టర్ సుక్కు బ్యాచ్ పెరుగుతోంది. ఈయన స్కూల్ నుంచి వస్తున్న వారి సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతోంది. కానీ సక్సెస్ అవుతున్న వారి సంఖ్య మాత్రం పెరగడం లేదు. సుకుమార్ వద్ద దర్శకత్వ శాఖలో పని చేసిన మరో అసిస్టెంట్ అంటే సహాయ దర్శకుడు డైరెక్టర్గా పరిచయమవుతున్నారు. దిల్ రాజు సోదరుడైన శిరీష్ తనయుడు ఆశిష్ రెడ్డి హీరోగా కొత్త చిత్రం సెల్ఫిష్ ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలైన విషయం తెలిసిందే. ఈ మూవీ ద్వారా సుకుమార్ మాజీ అసోసియేట్ కాశి విశాల్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దాదాపు సుక్కు వద్ద 5 ఏళ్ల పాటు అసోసియేట్ గా వర్క్ చేసిన కాశీ విశాల్ సెల్ఫిష్ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన ఓ చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో వున్న టాప్ డైరెక్టర్ లైన త్రివిక్రమ్ రాజమౌళి బోయపాటి శ్రీను ల వద్ద దర్శకత్వ శాఖలో పని చేసిన చాలా మంది దర్శకులుగా నిలబడాలని ప్రయత్నాలు చేశారు. కానీ ఎవరూ పెద్దగా రాణించలేదు. కానీ సుకుమార్ స్కూల్ నుంచి వచ్చి వాళ్లలో కొంతలో కొంత వరకు నిలబడ్డారు. మంచి విజయాల్ని అందించారు. ఓ అసిస్టెంట్ ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్ నే అందించి గురువుగా సుక్కుని గర్వపడేలా చేశాడు. సుకుమార్ స్కూల్ నుంచి ఇప్పటి వరకు నలుగురు దర్శకులుగా పరిచయం అయ్యారు. కుమారి 21 ఎఫ్ తో పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకుడు సినిమాతో హరి ప్రసాద్ జక్కా చక్కిలి గింత తో వేమారెడ్డి ఉప్పెనతో సానా బుచ్చిబాబు దర్శకులుగా పరిచయం అయ్యారు. అయితే ఇందులో సానా బుచ్చిబాబు మాత్రమే ఉప్పెన తో బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకుని స్టార్ డైరెక్టర్ ల జాబితాలో చేరిపోయాడు. అయితే మిగతా వాళ్లు మాత్రం ఇప్పటికీ దర్శకులుగా స్ట్రగుల్ అవుతూనే వున్నారు. ఈ దశలో సుక్కు దగ్గర అసోసియేట్ గా వర్క్ చేసిన కాశీ విశాల్ దర్శకుడిగా సెల్ఫిష్ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దిల్ రాజు శిరీష్ ల వారసుడు ఆశిష్ రెడ్డి హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఇటీవలే మొదలైంది. తెలంగాణ స్లాంగ్ లో సాగే ఈ మూవీలో సుక్కు శిష్యుడు డైరెక్టర్ గా సక్సెస్ అవుతాడా? అని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. కాశీ.. బుచ్చిబాబులా సక్సెస్ అవుతాడా? లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## "సర్కారు వారి పాట" రిలీజ్ పై నో కాంప్రమైజ్.?

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా అయినటువంటి "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మహేష్ ని ఎప్పుడెప్పుడు చూద్దామా అని మహేష్ ఫ్యాన్స్ తో పాటు జెనరల్ మూవీ లవర్స్ ఉవ్విళ్లూరుతున్నారు. అయితే గత కొన్ని రోజులు నుంచి మాత్రం ఈ సినిమా రిలీజ్ డేట్ పరంగా పలు ఊహాగానాలు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై మాత్రం లేటెస్ట్ క్లారిటీ వినిపిస్తుంది. మేకర్స్ అయితే ఎట్టి పరిస్థితుల్లో ఈ సినిమాని అనుకున్న డేట్ మే 12కే రిలీజ్ చేయబోతున్నట్టు ఫిక్స్ అయ్యారట అందులో నో కాంప్రమైజ్ అన్నట్టు తెలుస్తుంది. సో ఈ సినిమా రిలీజ్ డేట్ లో అయితే ఎలాంటి మార్పు లేదని చెప్పాలి. ఇక ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు.

# వర్మ మళ్లీ హర్టయ్యాడట.. ఎందుకో?




వర్మకు ఏ చిన్న ఇన్సిడెంట్.. వీడియో లభించినా కోతికి అరటిపండు దొరికినట్టే అవుతోంది. దాన్ని ఆధారంగా చేసుకుని తనకు తగ్గట్టుగా అన్వయించుకుంటూ సెటైర్లు వేసేస్తున్నాడు. ఇటీవల కేజీఎఫ్2 రిలీజ్ తరువాత ఈ మూవీ మాన్ స్టార్ లా దూసుకుపూఓతోందని సౌత్ నుంచి డబ్బింగ్ అయిన బాహుబలి 2 కేజీఎఫ్ 2 రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి బాలీవుడ్ కు షాకిచ్చాయని ఇప్పుడు బాలివుడ్ పరిస్థితి ఏంటని వరుస కామెంట్ లు చేసిన వర్మ మరో అడుగు ముందుకేశారు. కేజీఎఫ్ 2 బాలీవుడ్ వాళ్లకు హారర్ సినిమాతో సమానమని ఈ సినిమా విజయంతో వాళ్లు నిద్రలేని రాత్రులు గడపడం ఖాయమని సెటైర్లు వేశాడు. ఇదిలా వుంటే వర్మ మరోసారి మెగా హీరోలపై పడ్డాడు. గతంలో బన్నీని పాన్ ఇండియా స్టార్ అంటూ భవిష్యత్తులో మెగా ఫ్యామిలీ బన్నీ తాలుక అని చెప్పుకోవాల్సి వస్తుందని సెటైర్లు వేసిన వర్మ తాజాగా చిరు చరణ్ లకు సంబంధించిన ఓ వీడియోని షేర్ చేసి మళ్లీ రెచ్చిపోయాడు. చరణ్ చిరులపై వ్యంగ్యంగా కామెంట్ చేశాడు. కొరటాల శివ దర్శకత్వంలో మెగాస్టార్ నటించిన చిత్రం ఆచార్య. ఈ చిత్రంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీని ఏప్రిల్ 29న అత్యంత భారీ స్థాయిలో మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ ని ప్రారంభించిన మేకర్స్ తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ని విడుదల చేసింది. ట్రైలర్ లో ఊహించని విధంగా ఇద్దరి పాత్రలు వుండటం.. చరణ్ పాత్ర తో ట్రైలర్ మొదలు కావడంతో మెగా ఫ్యాన్స్ పట్టరాని ఆనందంతో ఊగిపోతున్నారు. ఈ మూవీ రిలీజ్ రోజు ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ రిలీజ్ మరో రెండు వారాలు వున్న నేపథ్యంలో ఈ చిత్రంలో చరణ్ చిరుపై చిత్రీకరించిన సాంగ్ కు సంబంధించిన లిరికల్ వీడియోని మేకర్స్ ఈ నెల 18న విడుదల చేస్తున్నారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ వీడియోని విడుదల చేసింది. ఈ వీడియోలో చిరు చరణ్ ల మధ్య సరదా సంభాషణ సాగింది. నువ్వు నన్ను డామినేట్ చేస్తావా అంటూ చిరు - చరణ్ ల మధ్య జరిగిన సంభాషణ శనివారం నుంచి నెట్టి వైరల్ గా మారింది. అయితే ఈ వీడియోని రీట్వీట్ చేసిన వర్మ ఈ సంభాషణ లో తగ్గేదేలే అనే మాటలు వాడినందుకు హర్ట్ అయ్యానని సెటైర్లు వేశాడు. నేను హర్ట్ అయ్యాను. వాళ్లిద్దరు సినిమా గురించి మాట్లాడుతూ తగ్గను తగ్గేదేలే.. అని అల్లు అర్జున్ డైలాగ్ లు వాడటం చూస్తుంటే బన్నీ న్యూ మెగాస్టార్ హీరో అని చరణ్ - చిరంజీవి రుజువు చేసినట్లుగా వుంది అంటూ వివాదాస్పదంగా స్పందిచాడు వర్మ. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ గా మారింది.

# మాధవన్ కొడుకుపై ప్రశంసల వెల్లువ



డాక్టర్ కొడుకు డాక్టర్..యాక్టర్ కొడుకు యాక్టర్ కావడాన్ని మనం చూసి ఉంటాం. ఇతర రంగాల్లోకి వెళితే వారిని వింతగా చూస్తాం.. లగ్జరీల్లో పెరిగిన వారంతా తండ్రుల వారసత్వంలోనే ముందుకు వెళుతుంటారు. అయితే కొందరు చెడ ఆవాసాలతో చెడ్డ పేరు తెచ్చుకున్న వారు కూడా ఉన్నారు. బాలీవుడ్ అగ్రహీరోల వారసులు ఇప్పటికే డ్రగ్స్ సహా పలు కేసుల్లో చిక్కుకొని చెడ్డ పేరు తెచ్చుకున్నారు. అయితే తమిళ హీరో మాధవన్ కొడుకు మాత్రం సినీ రంగంలో కాకుండా మరో రంగంలోకి సత్తా చాటుతున్నాడు. అతడి ప్రతిభకు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సెలబ్రెటీల వారసులు ఇలా ఉండాలంటూ మాధవన్ కొడుకు వేధాంత్ ను ఉదాహరణగా చూపిస్తున్నారు. మాధవన్ తన కొడుకును ఎంత పద్ధతిగా పెంచాడంటూ ప్రశంసలు కురిపిస్తుంటారు. తాజాగా మాధవన్ కొడుకు వేధాంత్ మరోసారి దేశానికి సిల్వర్ పతాకాన్ని సాధించాడు. డేనిష్ ఓపెన్ 2022లో మాధవన్ కొడుకు వేధాంత్ కు వెండి పతకం లభించింది. ఈ విషయాన్ని మాధవన్ సోషల్ మీడియా ఖాతా ద్వారా ప్రకటించాడు. మాధవన్ తన కొడుకు ఫొటోను మాత్రమే కాకుండా మొదట వచ్చిన బంగారు పతకం సాధించిన వ్యక్తి ఫొటో కూడా షేర్ చేసి అభినందించాడు. భారతదేశానికి సాజన్ ప్రకాష్ బంగారు పతకాన్ని వేదాంత్ మాధవన్ సిల్వర్ పతాకాన్ని సాధించారని గర్వంగా చెప్పుకొచ్చాడు. ఇక ఈ నేపథ్యంలోనే గురువైన ప్రదీప్ కు థ్యాంక్స్ చెప్పాడు మాధవన్. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కూడా మాధవన్ థ్యాంక్స్ చెప్పేశాడు. ఇలా మాధవన్ పెట్టిన ట్వీట్ కు జనాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. మాధవన్ ను అతడి కొడుకును ఆకాశానికెత్తేస్తున్నారు. వారసులు అంటే ఇలా ఉండాలని.. కొడుకు ఇష్టాన్ని గౌరవిస్తూ ప్రోత్సహిస్తున్న మాధవన్ మీద నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.


# వరుస 100 కోట్ల క్లబ్ లతో మోతెక్కిస్తున్న సౌత్




వైరస్ ఉప్పెన వెలసింది. సౌత్ సినిమా మెరిసింది. కరోనా కోరలు కొన్నాళ్ల పాటు విషం చిమ్మినా కానీ వినోద పరిశ్రమ గెలుపును ఆపలేదని ప్రూవ్ అయ్యింది. మహమ్మారీ వెళ్లాక.. కేవలం రెండు వారాల గ్యాప్ లో వచ్చిన రెండు సౌత్ సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో సంచలన విజయం సాధించాయి. వీటిలో ఇటీవల సౌత్ నుంచి వచ్చి హిందీ మార్కెట్లో అద్భుత వసూళ్లను సాధించిన సినిమాల్లో ఆర్.ఆర్.ఆర్ - కేజీఎఫ్ 2 ఉన్నాయి. కేవలం తొలి వీకెండ్ లోనే 200కోట్లు పైగా వసూళ్లతో సంచలన విజయం సాధించాయి. కేవలం హిందీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాలు తొలి వీకెండ్ లో నే 100 కోట్ల గ్రాస్ వసూలు చేయడం హాట్ టాపిక్ గా మారింది. క్రైసిస్ అనంతరం ఇవి సంచలన విజయాలుగా నమోదయ్యాయి. ఆర్.ఆర్.ఆర్ ముందు ఇంకేదీ నిలవలేదు. హిందీ బాక్సాఫీస్ గడగడలాడింది. మూడు వారాల పాటు ఎదురే లేకుండా ఆర్.ఆర్.ఆర్ హవా సాగింది. ఇప్పుడు కేజీఎఫ్ 2 క్రేజ్ హిందీ బాక్సాఫీస్ వద్ద ఇతర సినిమాల్ని డామినేట్ చేయడం చర్చనీయాంశమైంది. కొన్ని థియేటర్లలో అదనంగా కుర్చీలు యాడ్ చేయాలని ప్రేక్షకులు డిమాండ్ చేశారని హిందీ వెబ్ సైట్లు పేర్కొనడం మూవీ క్రేజ్ ని వెల్లడిస్తోంది. ఇక ఇప్పట్లో సౌత్ సినిమాని డామినేట్ చేసేవి బాలీవుడ్ లో తీయగలరా? అనేంతగా వేవ్ క్రియేటైంది. అదే క్రమంలో షారూక్ ఖాన్ చెన్నై ఎక్స్ ప్రెస్ లాంటి మరో ప్రయోగాన్ని సౌత్ డైరెక్టర్ తో కలిసి చేస్తున్నారు. ఇంతలోనే సల్మాన్ భాయ్ కూడా అదే తరహాలో సౌత్ - నార్త్ క్రాస్ లవ్ స్టోరీతో సౌత్ - నార్త్ బాక్సాఫీసుల్ని జాయింట్ గా కొల్లగొట్టాలని గేమ్ ఛేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ఆ దిశగా ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఇక మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్.. అక్షయ్ కుమార్ .. అజయ్ దేవగన్ కూడా ఇదే బాటను అనుసరించే వీలుందని భావిస్తున్నారు. ఒకసారి గతం పరిశీలిస్తే .. హిందీ స్టార్లకు తెలుగు సినిమా చుక్కానీ లాంటిదని అర్థమవుతుంది.

టాప్ టాలీవుడ్ రీమేక్స్ తోనే..

ఖాన్ ల త్రయమే కాదు ఎందరో బాలీవుడ్ స్టార్లు కేవలం టాలీవుడ్ సినిమాల రీమేకుల్లో నటించి వంద కోట్ల క్లబ్ హీరోలుగా వెలిగారు. ఇది నిజంగానే టాలీవుడ్ స్టామినాకి చిహ్నంగా నిలిచింది. సల్మాన్ ఖాన్ నుండి షాహిద్ కపూర్ వరకు సూపర్ హిట్ అయిన టాలీవుడ్ సినిమాలతోనే అరుదైన వంద కోట్ల క్లబ్ అందుకున్నారు. సౌత్ దర్శకులే సల్మాన్ - షాహిద్ లాంటి హీరోలకు అంతటి ఘనకీర్తిని ఆపాదించారు. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమాలన్నీ చాలా కాలంగా హిందీలో రీమేకవుతున్నాయి. పోకిరి- రెడీ- కిక్- స్టాలిన్ సహా తమిళ మలయాళ పరిశ్రమకు చెందిన అనేక ఇతర సినిమాలను తిరిగి నిర్మించిన తరువాత సల్మాన్ ఖాన్ విజయంతో మెరుస్తున్నాడు. తెలుగు హిట్ అర్జున్ రెడ్డి రీమేక్ తో షాహిద్ కపూర్ 100 కోట్ల క్లబ్ లోకి ప్రవేశించగలిగాడు. బాలీవుడ్ స్టార్లంతా ఇప్పుడు ఇటువైపే చూస్తున్నారు. బాలీవుడ్లో రీమేక్ చేయబోయే రాబోయే తెలుగు సినిమాల జాబితా చూస్తే షాహిద్ కపూర్ జెర్సీ రీమేక్ లో నటిస్తున్నారు. నాని పోషించిన పాత్రను షాహిద్ హిందీ రీమేక్ లో పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి రీమేక్ కు కూడా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. పేద- అబ్బాయి.. ధనవంతురాలు ప్రేమ కథలో ట్విస్టులతో విలేజ్ నేపథ్యంలో ఆర్.ఎక్స్ 100 ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఈ మూవీని హిందీలో తడాప్ గా రీమేక్ చేసి రిలీజ్ చేయగా ఫర్వాలేదనిపించింది. మిలన్ లుథ్రియా దర్శకత్వంలో సాజిద్ నాడియాద్వాలా నిర్మించారు. ఈ చిత్రంలో అహన్ శెట్టి - తారా సుతారియా నాయకానాయికలుగా నటించారు. సునీల్ శెట్టి కుమారుడు అహన్ ఈ రీమేక్ తోనే బాలీవుడ్ లో అరంగేట్రం చేసాడు. విశ్వక్ సేన్ నటించిన హిట్ చిత్రాన్ని హిందీలో రీమేక్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు సైలేష్ కోలను హిందీలోకి రీమేక్ చేస్తుండగా.. దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రాజ్ కుమార్ రావు కథానాయకుడిగా నటిస్తున్నారు. అలాగే కరణ్ జోహార్ డియర్ కామ్రేడ్ రీమేక్ హక్కులను పొందారు. హిందీలో రీమేక్ క్యూలో ఉన్నవాటిలో బ్రోచేవారెవరురా- నిను వేదాని నీడను నేను కూడా ఉన్నాయి. సల్మాన్ .. అమీర్ .. షాహిద్ తరహాలోనే మునుముందు వంద కోట్ల క్లబ్ మన సినిమాల వల్లనే అందుకునే నవతరం హీరోలు ఎవరు? అన్నది కాస్త వేచి చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com